TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




మంగళవారం ఫిబ్రవరి 17, 2026 | సంపుటి :01 | సంచిక :30 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## అన్నదాతలకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అత్యద్భుతం



- వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిల్ గేట్స్
- సాగులో యాప్, డ్రోన్ల వినియోగం పరిశీలన
- సీఎం చంద్రబాబు, బిల్ గేట్స్‌కు రైతుల స్వాగతం
- ఏఐ ద్వారా పంట తెగుళ్ల గుర్తింపు ప్రక్రియ పరిశీలన

వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాంకేతిక వినియోగం, ఏఐ ఆధారిత రైతు సేవలను గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఉండవల్లి కరకట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం సందర్శించిన గేట్స్‌కు రైతుల్లో సాంకేతిక వినియోగాన్ని పెంచే కార్యక్రమాలపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో దిగుబడి పెంపు, సాగు ఖర్చు తగ్గింపుపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో అనలిటిక్స్, మానిటరింగ్ డాష్‌బోర్డులు వినియోగిస్తున్నామని వెల్లడించారు.

2లో

# నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

**రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు**

**సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, ఆమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్ట్స్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్.

2లో

## ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం: ప్రధాని మోదీ



దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు.

2లో

## పెళ్లికి ముందే లైంగిక సంబంధంలోకి ఎలా వెళ్తారో?: సుప్రీంకోర్టు



2లో

పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ అత్యాచార కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ.. ఓ బంధాన్ని ఏర్పరచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఓ వ్యక్తి గురించి పూర్తి వివరాలు తెలియకుండా పెళ్లికి ముందే లైంగిక సంబంధంలోకి ఎలా వెళ్తారని ప్రశ్నించింది.

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బిల్ గేట్స్ ప్రశంసలు

- అమరావతిలో పర్యటించిన గేట్స్ ఫౌండేషన్ చైర్మన్
- హలో ఫ్రెండ్ అంటూ చంద్రబాబును పలకరించిన గేట్స్
- సాంకేతిక పాలన, అమరావతి ప్రణాళికలపై కితాబు
- డ్రోన్ల వినియోగం, ఏఐ వైద్య సేవలపై హర్షం



గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన ఆసక్తికరంగా సాగింది. గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు ఆయనకు స్వాగతం పలకగా, సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా ఆహ్వానించారు. కారు దిగుతూనే "హలో ఫ్రెండ్, హౌ ఆర్ యూ" అంటూ గేట్స్ ముఖ్యమంత్రిని అప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, ఇతర కేబినెట్ మంత్రులను చంద్రబాబు ఆయనకు పరిచయం చేశారు.

2లో

## మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక.. 84 చోట్ల కాంగ్రెస్.. 17 స్థానాల్లో బీఆర్ఎస్




2లో

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్ఎస్ చేజిక్కించుకుంది.

## 18న మే నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల



2లో

తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2026 మే నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు (సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) టికెట్లకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్‌లో పేర్ల నమోదు ఈ నెల 18న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో ప్రారంభం కానుంది.



## సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ

**ఐదూళ్లపై మంత్రి అభ్యర్థన**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అమరావతిలో సమావేశం అయ్యారు. ఈభేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. తిరుమలలో తెలంగాణకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబుని తుమ్మల కోరారు. ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85శాతం నిధులను విడుదల చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి.. ఏపీలో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంత్రి తుమ్మల కోరారు.

## 26న నెల్లూరు మేయర్ ఎన్నిక

**ఎపి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులుఎపి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు**

నెల్లూరు, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించాల్సిందిగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు మేయర్ విషయంలో అన్యాయం జరుగుతోందంటూ మాజీ మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఆందోళనలు చేపట్టారు. అయితే జయవర్ధన్ ఆరోపణలను టీడీపీ నేతలు ఖండించారు. వైసీపీ ప్రోత్సాహంతోనే తమపై విషప్రచారం సాగించారని టీడీపీ నేతలు ఆరోపించారు. ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశాన్ని కూటమి ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రచారాలు చేశారన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో తమకేసంఖ్యా బలం అత్యధికంగా ఉందని టీడీపీ నేతలు పేర్కొన్నారు. కాగా, నెల్లూరు మేయర్ పదవికి దేవరకొండ శ్రీలతని టీడీపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే.





## నిజామాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్‌కుమార్ రెడ్డి



నిజామాబాద్: నిజామాబాద్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అందుకోసం నిధులు ప్రత్యేక కేటాయించనున్నట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ మేయర్ పీఠాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. రహదారులు, అభివృద్ధి విషయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వబోతోందని చెప్పారు. తెలంగాణలో నిజామాబాద్ ఓ గొప్ప నగరంగా అభివృద్ధి చెందాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు కృషి చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.

# సంపాదకీయం

## అసలు ఊహించామా ఇంతమంది పాఠకులను!



2022 వరకూ తెలుగు సాహిత్య స్థితిగతులు బయట ప్రపంచం దృష్టిలో పెద్ద చడీచప్పుడు లేకుండా ఉండేవి. ఉన్న కొద్దిమంది రచయితలో వారిలో వారు సాహిత్యాన్ని గురించి, రచనలను గురించి చర్చించుకుంటూ ఉండేవారు. ఒకరు రాసింది ఇంకొకరు చదవరనీ, సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి సన్నగిల్లిపోతోందనీ రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ పరిస్థితిని మార్చడానికి తోచిన పద్ధతిలో కొంతమంది సాహిత్యవేత్తలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రయత్నాలు చేస్తూండేవి. నవలల పోటీలు నిర్వహించడం, ఉత్తమ కథలను ఎంపిక చేసి సంచికలు తీసుకురావడం వగైరా ప్రయత్నాలు అందులో భాగంగా ఉండేవి. కానీ, ఇవేమీ ఆ కాస్త సాహిత్యలోకాన్నీ దాటుకుని పుస్తకాలు ముట్టుకోని జనాలపై ప్రభావం చూపించేవి కాదు. ఎవరైనా పుస్తకాలు చదవడానికి ఆసక్తి చూపించినా ఇళ్ళలో పెద్దవాళ్ళ నుంచి కాలేజీ లెక్చరర్ల వరకూ ప్రతీవారూ ఇంగ్లీష్ పుస్తకాలు చదవమని ప్రోత్సహించేవారు. ఇంగ్లీష్ పుస్తకాలు చదివితే కనీసం ఇంగ్లీష్ అయినా నేర్చుకోవచ్చు అని ఉచిత సలహాలు వచ్చేవి. ఇక క్రమేపీ డిజిటల్ కంటెంట్, అందులోనూ రీల్స్, షార్ట్స్ వంటివి ప్రాచుర్యం చెందుతూ ఉండడంతో అసలంటూ పుస్తకాలకే చోటు తగ్గిపోతున్న ప్రపంచంలో తెలుగు పుస్తకాలకు కాలం చెల్లిపోయినట్టే అందరూ భావించారు. మొత్తంగా, ఒక పుస్తకం 2000 నుంచి 4000 వేల కాపీలు విడుదలైన కొద్ది సంవత్సరాల్లో అమ్మగలిగితే అప్పట్లో గొప్ప విజయం సాధించినట్టే. బహుశా, కొద్ది మినహాయింపులు తప్ప పలు భారతీయ భాషల సాహిత్యవేత్తలు, పాఠకులు ఈ పరిస్థితిని రిలేట్ చేసుకోగలరు అనుకుంటాను.

అయితే, 2024--25 సంవత్సరాల్లో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023 వరకూ తెలుగులో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల కేటగిరీలో కొన్ని వేల కాపీలు అమ్ముడైన పుస్తకాలూ, ఆంగ్ల బెస్ట్ సెల్లర్ల తాలూకు అనువాదాలూ, కొన్ని దశాబ్దాల క్రితం నాటి క్లాసిక్స్ వంటివి ఉండడం పరిపాటి కాగా ఈ స్థితి 2024 నాటికి మారిపోయింది. ఐర్లాండ్‌లో స్థిరపడ్డ ఎన్నారై రవి మంత్రి రాసిన ఒక కొత్త ప్రేమకథాత్మక నవల -- 'అమ్మడైరీలో కొన్ని పేజీలు' 2024 సంవత్సరంలోనే కొన్ని నెలల వ్యవధిలో వేగం పుంజుకుని లక్ష కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించింది. ఈ నవల ఇదే వేగాన్ని 2025లోనూ కొనసాగిస్తూ లక్షా డెబ్భై అయిదువేల కాపీలు అమ్ముడైంది. పైగా పుస్తకాలు పట్టుకోరన్న అభిప్రాయం ఉన్న యువతలోకి ఈ నవల చొచ్చుకుపోవడం చాలామంది సాహిత్యపరులకు ఆశ్చర్యకరంగా తోచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ నవల చదువుతున్నట్టు వీడియోలు చేయటం, చదివి రివ్యూలు పోస్ట్ చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. ఇన్ని పుస్తకాలు నిజంగా అమ్ముడు కావట్లేదని, ఇదంతా కేవలం మార్కెటింగ్ గిమ్మిక్ కావచ్చని ఈ పరిణామాన్ని చూసి సందేహపరులు అనుమానించారు. అయితే, జాతీయ స్థాయిలో అమెజాన్ ట్రెండ్స్‌లో యువల్ నోవా హరారీ, సుధామూర్తి, అరుంధతీ రాయ్ వంటివారి రచనలను, 'సైకాలజీ ఆఫ్ మనీ', 'అటామిక్ హేబిట్స్' లాంటి పుస్తకాలను దాటుకుని నెంబర్ 1 సెల్లర్‌గా నెలల పాటు నిలబడుతూ ఉండడమూ, చివరకు 2014లో అమెజాన్ ఇండియా ప్రకటించిన టాప్ 10 పుస్తకాల్లో రెండోస్థానంలో నిలవడమూ ఈ సందేహాలను పటాపంచలు చేశాయి. హైదరాబాద్ బుక్ ఫెయిర్, విజయవాడ బుక్ ఫెయిర్ వంటిచోట్ల కూడా ఈ పుస్తకాన్ని జనం కొనడమూ, రచయిత భారతదేశానికి తిరిగివచ్చినప్పుడు హైదరాబాద్‌లో జరిగిన వివిధ 'మీట్ ద ఆథర్' కార్యక్రమాలకు భారీ స్పందన రావడమూ వంటివి కూడా ఈ కొత్త పరిణామాన్ని కళ్ళకు కట్టాయి. రవి మంత్రి 2024లోనే ఆన్‌లైన్‌లో కాంటెంట్ క్రియేటర్‌గా, ఇన్‌ఫ్లుయెన్సర్‌గా విజయవంతం అవుతూ ఉండడంతో ఇదంతా కేవలం ప్రచారార్భాటం వల్ల జరిగిన ఒక వన్ ఆఫ్ పరిణామం అని తెలుగు సాహిత్యాన్ని దశాబ్దాలుగా గమనిస్తున్న చాలామంది కొట్టిపారేశారు. అయితే, యువ సాహిత్యకారులు కడలి సత్యనారాయణ రాసిన 'చిక్ లిట్', మహమ్మద్ గౌస్ రాసిన '826 కిమీ', ప్రసాద్ రామతోట రాసిన '90స్ లవ్‌స్టోరీ', శ్రీనివాస్ కాశెట్టి రాసిన 'అయోధ్య చేరిన కృష్ణ'... ఇవన్నీ కొన్ని నెలల వ్యవధిలోనే పదుల వేల కాపీలు దాటాయి. 'అమ్మడైరీలో కొన్ని పేజీలు' పుస్తకం లక్షన్నర కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించడానికి ముందే వి. మల్లికార్జున్ 'ఇరానీ కేఫ్', సీతారామరాజు 'రామగ్రామ నుంచి రావణలంకకు' వంటి పుస్తకాలు కొద్ది నెలల్లోనే పలు రీప్రింట్లతో కొత్త పాఠకులను సంపాదించాయి. దీన్ని బట్టి కూడా ఇదేమీ హఠాత్తుగా రాత్రికి రాత్రి వచ్చిన పరిణామం కాదని అర్థమవుతుంది. మరోవైపు, వివిధ పబ్లికేషన్లు, ఆడియో బుక్స్ యాప్‌లు వంటివి కూడా అభివృద్ధి చెందుతున్నాయి (అజు పబ్లికేషన్స్, అన్వీక్షికి పబ్లిషర్స్, ఛాయ బుక్స్, ఎలమి పబ్లికేషన్స్ వంటి పబ్లిషింగ్ సంస్థలు, దాసుభాషితం వంటి ఆడియో బుక్స్ యాప్‌లు ఇందుకు ఉదాహరణ.). ఇన్‌స్టాగ్రామ్‌లో పుస్తకాల గురించి చర్చించి, వాటిని ప్రమోట్ చేసే బుక్‌ఫ్లుయెన్సర్లు ఈ పరిణామంలో ఒక కీలకమైన తోడ్పాటును అందిస్తున్నారు (తెలుగు కలెక్టివ్, ఆరుద్ర ఈశ్వర్, విముక్త సుధ వంటివారు ఇందుకు ఉదాహరణ). మొత్తంగా, ప్రభుత్వ ప్రోత్సాహం, పెద్ద సంస్థల మద్దతు, సినిమా ప్రముఖుల ప్రోత్సాహం... ఇవేమీ లేకుండా ఒక ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతున్నట్టు కనిపిస్తోంది.

ఎందుకని ఈ పుస్తకాలు అమ్ముడవుతున్నాయి? ఎవరు కొంటున్నారు? ఎందుకు కొంటున్నారు? ఎలాంటి పుస్తకాలు అమ్ముడవుతున్నాయి? వంటి విషయాలపై అనక్‌డోటల్ రిఫరెన్సులు మినహాయిస్తే పరిశోధనలు కానీ, స్టడీలు కానీ పెద్దగా జరిగినట్టు కనిపించడం లేదు. ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో చేసిన ప్రచారం వల్ల పుస్తకాలు అమ్ముకోగలుగుతున్నారని విమర్శనాత్మకంగా రాస్తున్నవారు కూడా పాఠకులు ఎందుకు కొంటున్నారో, ఈ పుస్తకాల్లో ఏం ఆకర్షిస్తోందో లోతుగా పరిశీలించిన దాఖలాలు లేవు. తెలుగు కలెక్టివ్ అన్న ఇన్‌స్టాగ్రామ్ పేజీని స్థాపించి దాన్ని ఒక సాహిత్య, సాంస్కృతిక సముదాయంగా అభివృద్ధి చేస్తున్నవారిలో ఒకడైన ఆదిత్య అన్నావఝుల ఈ విషయంపై మాట్లాడుతూ, "యంగ్‌స్టర్స్ వాళ్ళని వాళ్ళు చూసుకునేలాంటి రిలేటబుల్ కంటెంట్ ఉండడం, సులువుగా అర్థమయ్యే భాషలో రాయడం బాగా లాభిస్తోంది. సాహిత్యంలో సామాన్యంగా ఉండే వివిధ వాదాలకు ఈ రచనలు సామాన్యంగా దూరంగా ఉంటున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండ్ కావడం, అమెజాన్ ప్లాట్‌ఫాంలో సజెషన్లు వంటివీ, పుస్తక ప్రచురణ విషయంలో ఇంతకుముందున్న బేరియర్స్ తగ్గిపోవడం ఈ మార్పు విషయంలో దోహదం చేసింది" అన్నాడు. 1990ల్లో ప్రారంభమైన ఇండస్ట్రియలైజ్డ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ కోచింగ్ మోడల్ వల్ల భాషకు, సాహిత్యానికి దూరమైపోయిన తరాలు తిరిగి వాటివైపు ఆకర్షితులవుతున్నాయా? షార్ట్ ఫామ్ కంటెంట్‌కి అడిక్ట్ అయ్యారనీ, భారతీయ భాషల పట్ల ఆసక్తి చూపట్లేదనీ అంతా భావించే యువత తిరిగి లాంగ్‌ఫామ్ కంటెంట్ వైపు వస్తున్నార నేందుకు, అందులోనూ భారతీయ భాషల పుస్తకాలపై ఆసక్తి చూపుతున్నారనేందుకు ఈ ట్రెండ్ తొలి సంకేతమా? ఈ కోణాల్లో మరింత లోతుగా పరిశీలించి తెలుసుకోవాల్సి ఉంది. అయితే, అంతవరకూ ఈ పరిణామాన్ని ఆసక్తితో చూసి సంతోషించవచ్చు.

## పెళ్లికి ముందే లైంగిక సంబంధంలోకి ఎలా వెళ్తారో?: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

వివాహానికి ముందు శారీరకంగా కలవాల్సిన అవసరమేముందని జస్టిస్ బీవీ నాగరత్న బాధితురాలిని ప్రశ్నించారు. యువతులు కానీ, యువకులు కానీ వివాహానికి ముందు ఎవరూ ఎవరినీ నమ్మకూడదంటూ హితవు పలికారు.

"బహుశా మనం పాతకాలపు వాళ్లమే కావచ్చు... కానీ పెళ్లికి ముందు, ఒక అబ్బాయి, అమ్మాయి అపరిచితులు. వారి బంధం ఎంత బలంగా ఉన్నప్పటికీ.. వివాహానికి ముందు శారీరక సంబంధంలోకి ఎలా వెళ్లగలుగుతున్నారో అర్థం కావట్లేదు" అని జస్టిస్ బీవీ నాగరత్న వ్యాఖ్యానించారు. ఈ కేసు తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.

కేసు ఏమిటంటే?

ప్రాసిక్యూటర్ తెలిపిన వివరాల ప్రకారం.. 2022లో ఓ మ్యాట్రిమోని ద్వారా ఓ యువతికి ఓ యువకుడు పరిచయం అయ్యాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. కొంతకాలం తర్వాత అతడికి అప్పటికే రెండు వివాహాలు అయినట్లు తెలుసుకున్న యువతి ప్రశ్నించగా ప్రైవేటు వీడియోలు బయటపెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా..అత్యాచారం కేసు నమోదు చేశారు. ఈ కేసులో బెయిల్ కోరుతూ నిందితుడు వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.

## మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నిక.. 84 చోట్ల కాంగ్రెస్.. 17 స్థానాల్లో బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

ఒక స్థానంలో భాజపా విజయం సాధించింది. మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 116 మున్సిపాలిటీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాల సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజార్టీ కనబరచగా.. 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా, వివిధ పార్టీల మధ్య పొత్తులు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో కొన్ని మున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు.

## 18న మే నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్ల విడుదల

మొదటి పేజీ తరువాయి

ఈ టికెట్లకు ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం డిప్‌లో ఎంపికచేస్తారు.

డిప్‌లో ఈ-టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 21న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు.

23 ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24 ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు.మే నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

## ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు."సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

**కృత్రిమ మేధలో అగ్రస్థానం భారత్ లక్ష్యం!**

నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

## నేటినుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

మొదటి పేజీ తరువాయి


ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

## రెండు మున్సిపల్ మేయర్ల ఎన్నిక వాయిదా

### నేడు నిర్వహిస్తామని ప్రకటించిన అధికారులు

జహీరాబాద్, ఇంద్రేశం ఎన్నిక వాయిదా పడ్డాయి. ఇవాళ జరగాల్సిన ఎన్నికలకు అవసరమైన సంఖ్యలో కౌన్సిలర్లు హాజరుకాకపోవడంతో అధికారులు ఎన్నికలను నేటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఈ రెండు మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల పక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీ బీజేపీ సహకారం తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతుతో ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు గులాబీ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు జహీరాబాద్‌లో స్వతంత్రులను తమ వైపు తిప్పుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ కూడా చర్యలు చేపడుతోంది. ఈ పరిణామాలతో రెండు మున్సిపాలిటీల్లో రాజకీయ ఉత్కంఠ నెలకొంది. మంగళవారం జరిగే ఎన్నికల్లో ఏ పార్టీకి పీఠం దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## ఆంధ్రప్రదేశ్ లో టెక్నాలజీ పాలన అద్భుతం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టెక్నాలజీతో అందిస్తున్న పాలన అద్భుతంగా ఉందని గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ కొనియాడారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సందర్శించిన బిల్ గేట్స్, అక్కడ డిస్ ప్లే వాల్స్‌పై ప్రదర్శించిన ప్రజెంటేషన్లను పరిశీలించారు. ఆర్టీజీఎస్ ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలోని డేటా లేక్ వ్యవస్థ ద్వారా అన్ని ప్రభుత్వ విభాగాలను అనుసంధానించామని, తద్వారా వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతున్నామని తెలిపారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డులు, అమరావతి రాజధాని అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 921 రకాల పౌర సేవలను సులభతరం చేసి ప్రజల చేతుల్లోకి తీసుకెళ్లామని చంద్రబాబు వివరించారు. భూ రికార్డుల భద్రత గురించి బిల్ గేట్స్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, బ్లాక్ చైన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, క్యూఆర్ కోడ్ వంటి ఫీచర్లతో పారదర్శకత పెంచామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న తీరును గేట్స్ అడిగి తెలుసుకున్నారు. పన్నుల వసూళ్ల ప్రక్రియ అద్భుతంగా ఉందని వ్యాఖ్యానించిన గేట్స్, జీఎస్టీ అమలు తర్వాత ఈ విధానం మరింత సులభతరమైందని చంద్రబాబు వివరించారు.

గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టును గేట్స్ ఆసక్తిగా పరిశీలించారు. డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లపై సలహాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించి వైద్య సేవలు అందించే విధానం చాలా బాగుందని గేట్స్ ప్రశంసించారు. అల్ట్రా సౌండ్, స్కానింగ్ పరీక్షలు గర్భిణులకు తక్కువ వ్యయానికే అందుబాటులోకి వస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో 30 శాతం నీటి వనరులు, పచ్చదనానికి కేటాయించడంపై గ్రేట్ వర్క్ అంటూ కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, అధికారులు ధాత్రిరెడ్డి, మలికా గార్గ్, ప్రఖర్ జైన్, సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

## అన్నదాతలకు ఏఐ, అగ్రిటెక్ సేవలు అత్యద్భుతం



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మహిళా రైతులు మణి, అన్నపూర్ణ.. ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన ఏపీఏఐఎంఎస్ రైతు యాప్ గురించి గేట్స్‌కు వివరించారు. ఈ యాప్ ద్వారా ఏ పంటలు పండించాలి, సాగునీటి నిర్వహణ, నేల స్వభావం, ధరలు, మార్కెట్ సమాచారం, పురుగు మందుల నియంత్రణ వంటి విషయాలు సులభంగా తెలుసుకుంటున్నామని చెప్పారు. ఏఐ ద్వారా పంట తెగుళ్ల గుర్తింపు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, డ్రోన్ సేవలు పొంది పురుగు మందులను వినియోగిస్తున్న తీరును తెలిపారు. బిల్ గేట్స్ సమక్షంలోనే రైతులు ఏఐ టూల్ ఉపయోగించి, వ్యాధి సోకిన మొక్క ఫోటో తీసి అప్లోడ్ చేయగా.. ఏఐ ఆ వ్యాధిని గుర్తించి నివారణ సూచనలు అందించింది. అనంతరం డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారీని స్వయంగా చూసిన బిల్ గేట్స్, రైతులకు ఏఐ-అగ్రి టెక్ సేవలు అత్యద్భుతంగా అందిస్తున్నారంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై బిల్ గేట్స్ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి

బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రాశస్త్యాన్ని గేట్స్ కు ముఖ్యమంత్రి వివరించారు. అనంతరం ఆర్టీజీ సెంటర్ ను సందర్శించిన గేట్స్ కు, పాలనలో అడ్వాన్స్ టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును ఉదాహరణలతో సహా వివరించారు.

కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టు పురోగతిని తెలుసుకున్న గేట్స్ "దట్స్ నైస్" అంటూ మెచ్చుకున్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం, డేటా లేక్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడాన్ని అభినందించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తక్కువ ధరకే అందిస్తే పేదలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అమరావతి రాజధాని బ్లూ-గ్రీన్ కాన్సెప్ట్, ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ ను పరిశీలించి "గ్రేట్ వర్క్" అని కొనియాడారు. రాజధానిలో గ్రీన్ ఎనర్జీ వినియోగంపై చంద్రబాబు వివరించారు. మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో గతంలో హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ రావడానికి దారితీసిన పరిస్థితులను వారు గుర్తు చేసుకున్నారు. మొదటి భేటీలోనే చంద్రబాబు విజనరీ ఆలోచనలను తాను గుర్తించానని గేట్స్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అనంతరం వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన బిల్ గేట్స్ బృందం సాగులో టెక్నాలజీని పరిశీలించింది. ఏపీ-ఏఐఎంఎస్ మొబైల్ యాప్ ద్వారా పంట తెగుళ్లను గుర్తించడం, డ్రోన్ ద్వారా మందుల పిచికారీ చేసే విధానాన్ని గేట్స్ ఆసక్తిగా తిలకించారు. ప్రకృతి సాగు ఉత్పత్తులను పరిశీలించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా రైతులు వండించిన స్థానిక వంటకాలను బిల్ గేట్స్ రుచి చూశారు. పర్యటన పొడవునా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై నైస్, గుడ్, గ్రేట్ అంటూ గేట్స్ ప్రశంసలు కురిపించారు.

భారతీయ వెలుగు
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

# సివిల్స్ సర్వీస్ పాస్ -- పాలిటిక్స్ ఫెయిల్ !

**- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ**



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

రాజకీయాలపై ఆసక్తితో వీఆర్ఎస్ తీసుకున్నారు. కానీ ఆయన మళ్లీ ప్రైవేటు ఉద్యోగంలో చేరిపోయారు. తన జీవితంలో అత్యంత విలువైన ఏడెనిమిదేళ్లు ఆయన రాజకీయంపై పెట్టుబడి పెట్టి నష్టపోయారు. ఆయనే కాదు... జయప్రకాష్ నారాయణ కూడా లోక్ సత్తా ద్వారా ప్రయత్నించి విఫలమయ్యారు. నిజానికి చాలా మంది సివిల్ సర్వీస్ అధికారులు రాజకీయాల్లో రాణించారు..రాణిస్తున్నారు. కానీ మొత్తంగా వ్యవస్థను మార్చేస్తామని వస్తున్న వారు మాత్రమే విఫలమవుతున్నారు. దీనికి కారణం వారు రాజకీయాలను అర్థం చేసుకోలేకపోవడం, రాజకీయ పరిణామాలను తట్టుకుని నిలబడలేకపోవడమే.

**పార్టీల్లో చేరిన సివిల్ సర్వీస్ అధికారులు హ్యాపీ**

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాల్లోకి వచ్చిన అధికారులను ప్రధానంగా రెండు వర్గాలుగా విభజించవచ్చు. మొదటి కేటగిరీలో ఇప్పటికే ఉన్నది ప్రధాన పార్టీల్లో చేరి, ఆ పార్టీల అండతో ఎన్నికల్లో పోటీ చేసేవారు. ఈ కోవకు చెందిన చాలా మంది ప్రజా ప్రతినిధులుగా గెలిచారు. మంత్రులయ్యారు. ఎంపీలయ్యారు. ఇప్పుడు ఎంపీలుగా ఉన్నారు. అయితే వీరిలో ఎక్కువ మంది రిజర్వుడు కేటగిరీకి చెందిన వారే. వీరు వ్యవస్థకు అనుగుణంగా మారి, రాజకీయ పార్టీల యంత్రాంగాల్లో భాగమే విజయ తీరాలకు చేరారు.

**వ్యవస్థనే ప్రకాళన చేయాలనుకున్న కొంత మంది అధికారులు**

రెండో కేటగిరీలో రాజకీయ వ్యవస్థనే ప్రక్షాళన చేయాలనే ఆశయంతో సొంతంగా పార్టీలు పెట్టిన వారు ఉన్నారు. ఈ విభాగంలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ (, వి.వి. లక్ష్మీనారాయణ వంటి వారు ఉంటారు. జయప్రకాష్ నారాయణ గారు ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, ఆయన పార్టీని రాష్ట్రవ్యాప్త శక్తిగా మార్చలేకపోయారు. ఇక జేడీ గా గుర్తింపు పొందిన లక్ష్మీనారాయణ, 2019లో జనసేన తరపున పోటీ చేసి ఓడిపోయి, 2024లో సొంత పార్టీతో బరిలోకి దిగి డిపాజిట్ కోల్పోయారు. వీరిద్దరి వైఫల్యం వెనుక ప్రధాన కారణం.. రాజకీయ క్షేత్రంలో కావాల్సిన మేనేజ్మెంట్ కంటే సిద్ధాంతాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం.

**అడ్మినిస్ట్రేషన్ వర్సెస్ పాలిటిక్స్**

అధికారులుగా ఉన్నప్పుడు వీరు రాజకీయ నేతలు చెప్పిన పనులను నిబంధనల ప్రకారం అమలు చేయడంలో గొప్ప నేర్పు చూపిస్తారు. అంటే, ఒక లక్ష్యం ఇస్తే దానిని ఎలా పూర్తి చేయాలో వారికి బాగా తెలుసు. కానీ రాజకీయం అంటే కేవలం అమలు చేయడం కాదు. ప్రజలను సమీకరించడం, ఎమోషన్స్‌ను ఓట్లుగా మార్చడం . క్షేత్రస్థాయిలో కేడర్‌ను నిర్మించడం. అధికారులు తమ కెరీర్ అంతా ఏసీ రూముల్లో, ప్రోటోకాల్ మధ్య గడుపుతారు. రాజకీయాల్లోకి వచ్చాక ఆ ప్రోటోకాల్ గోడలు బద్ధలు కొట్టుకుని సామాన్య ఓటరుతో మమేకం కావడంలో వారు తడబడుతున్నారు. అదే సమయంలో రాజకీయాల్లో కన్సిస్టెన్సీ చాలా ముఖ్యం. దాన్ని పాటించడం మాజీ అధికారుల వల్ల కావడం లేదు.

**జనబలం కంటే హైప్ ఎక్కువ**

కొత్త పార్టీలు పెట్టిన అధికారుల విషయంలో సోషల్ మీడియాలో , చదువుకున్న వర్గాల్లో విపరీతమైన హైప్ కనిపిస్తుంది. కానీ, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలను శాసించే గ్రామీణ ఓటర్లు, కుల సమీకరణలు , సంక్షేమ పథకాల ముందు వీరి నిజాయితీ నినాదం పలచనైపోతోంది. జేడీ లక్ష్మీనారాయణ వంటి వారు జీరో బడ్జెట్ ఎన్నికలంటూ చేసిన ప్రయోగాలు ఆదర్శంగా ఉన్నా, ఆచరణలో ఓట్లను రాబట్టలేకపోయాయి. కేవలం మేధోవర్గాన్ని ఆకట్టుకుంటే సరిపోదని, ప్రజా రాజకీయాల్లో మాస్ అప్పీల్ ముఖ్యమని ఈ పరిణామాలు నిరూపిస్తున్నాయి. అధికారులు తాము సర్వీసులో ఉన్నప్పుడు చూపించిన పట్టును రాజకీయాల్లో చూపలేకపోవడానికి కారణం.. వారు ఆర్డర్ ఇచ్చే స్థానం నుంచి అభ్యర్థించే స్థానానికి మారలేకపోవడమే. రాజకీయ నేతలు ప్రజల పల్స్ పట్టుకుని, వారికి ఏం కావాలో అది మాట్లాడతారు. కానీ అధికారులు ఏది మంచిదో అది చెప్పాలని ప్రయత్నిస్తారు. ఈ రెండిటి మధ్య ఉండే సన్నని గీతను దాటలేక, రాజకీయ వ్యూహకర్తలుగా రాణించే వారు సైతం.. నేరుగా రాజకీయం చేయడంలో విఫలమవుతున్నారు. ఫలితంగా, చివరకు రాజకీయాలకు స్వస్తి పలికి తిరిగి ఉద్యోగాలకో లేదా సలహాదారుల బాధ్యతలకో పరిమితమవుతున్నారు.

# బీఆర్ఎస్ ట్విస్ట్‌తో మరింత ఉత్కంఠ

- కరీంనగర్ మేయర్ ఎన్నిక.. హోటల్లో సమావేశమైన బండి సంజయ్
- కార్పొరేషన్ ఎన్నికల్లో 66కు గాను 30 స్థానాలు గెలుచుకున్న బీజేపీ
- మజ్లిస్, బీఆర్ఎస్, స్వతంత్రులతో కలిపి మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు
- తాము తటస్థంగా ఉంటామని బీఆర్ఎస్ ప్రకటన



**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్**

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి ఈ రోజు మేయర్, ఛైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా పార్టీలకు స్పష్టమైన మెజార్టీ వచ్చిన చోట ఎన్నిక సాఫీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. హంగ్ ఏర్పడిన చోట మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను దక్కించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాయి. చిత్రవిచిత్రమైన పొత్తులు కుదుర్చుకుంటున్నాయి.

ఏడు కార్పొరేషన్‌లలో కరీంనగర్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడ 66 స్థానాలకు గాను బీజేపీ 30, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, మజ్లిస్ 3, ఇతరులు 10 మంది కార్పొరేటర్లుగా గెలిచారు. కార్పొరేషన్‌లో ఎక్స్‌అఫీషియోతో కలిపి సభ్యుల సంఖ్య 69కి చేరగా, మేయర్ పదవికి 35 మంది మద్దతు అవసరం. ఎన్నికల అనంతరం బీజేపీలో కొందరు కార్పొరేటర్లు చేరడంతో, బీజేపీ బలం 34 వరకు చేరుకుంది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎక్స్ అఫీషియో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.

అయితే 14 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ కూడా మజ్లిస్, స్వతంత్రులు, బీఆర్ఎస్ పార్టీతో కలిసి మేయర్ పదవిని దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే, బీఆర్ఎస్ మద్దతు తీసుకోకూడదని పార్టీ రాష్ట్రస్థాయి నేతల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్ కూడా కీలక ప్రకటన చేసింది. మేయర్ ఎన్నికల్లో తాము తటస్థంగా ఉంటామని ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది తటస్థంగా ఉంటే, ఓటింగ్‌లో పాల్గొనే సభ్యుల సంఖ్య 59కి తగ్గి, మేజిక్ ఫిగర్ 30గా ఉంటుంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

కాగా, బండి సంజయ్ కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో పార్టీకి చెందిన కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక సమయంలో ఎలా వ్యవహరించాలో ఆయన సూచనలు చేశారు. సమావేశం అనంతరం కార్పొరేటర్లతో కలిపి ఆయన కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకోనున్నారు.

జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నిక కూడా ఆసక్తికరంగా మారింది. ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి వర్గం సభ్యులు, కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ వర్గం సభ్యులు వేర్వేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. జగిత్యాలలో 50 స్థానాలకు గాను కాంగ్రెస్ 23, జీవన్ రెడ్డి వర్గం కాంగ్రెస్ 17 స్థానాలు గెలుచుకుంది. దీంతో ఇక్కడ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్లుగా ఉంది.

# అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య అరెస్ట్ జైలుకు తరలింపు



**భారతీయ వెలుగు ప్రతినిధి బెంగళూరు**

అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను సుబేదార్ పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.

హనుమకొండ జిల్లా : అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను హనుకొండ జిల్లా సుబేదారి పోలీసులు నిన్న రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.జడ్జి ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.అక్షర చిట్ ఫండ్ సంస్థలో చిట్టీలు వేసిన వందలాది మంది భాదితులకు చిట్టి గడువు ముగిసిన కూడా యాజమాన్యం డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా మంది బాధితులు సుబేదారి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు పై పలు కేసులు నమోదు చేసి, రెండు సార్లు జైలుకు కూడా పంపించారు. మరో రెండు కేసుల్లో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. శ్రీవిద్య అమెరికా నుంచి వస్తుండగా బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరుపరిచి నర్సంపేట జైలుకు తరలించునట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

# గులాబీ విజేతలు కాంగ్రెస్ వైపు ...!?

- కేటీఆర్ ఆపలేరా!?



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన గంటల వ్యవధిలోనే రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. నామమాత్రపు సీట్లు గెలుచుకున్న చోట్ల సైతం భారత రాష్ట్ర సమితి తన ఉనికిని కాపాడుకోవడంలో విఫలమవుతోంది. ముఖ్యంగా కామారెడ్డి, కరీంనగర్ వంటి కీలక ప్రాంతాల్లో గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఫలితాలు రాగానే అధికార కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్టానం కనుసన్నల్లోనే ఈ వలసలు జరుగుతున్నాయా? లేక నాయకత్వంపై నమ్మకం లేక నేతలు గీత దాటుతున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు సొంత పార్టీ శ్రేణులనే కలవరపెడుతున్నాయి.

**కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం?**

కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కించుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం కుదిరిందంటూ ప్రచారం జరుగుతోంది. తాజా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ కార్పొరేషన్‌లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు . మొత్తం 66 డివిజన్లలో బిజెపి 30 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించగా, కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9, ఎంఐఎం 3 స్థానాల్లో విజయం సాధించాయి. స్వతంత్రులు 8 మంది కీలక పాత్ర పోషిస్తున్నారు. బిజెపిని మేయర్ పీఠానికి దూరం చేసేందుకు కాంగ్రెస్-బీఆర్ఎస్-ఎంఐఎం కలిసి పని చేస్తున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. దానికి తగ్గట్లుగానే కాంగ్రెస్ కార్పొరేటర్లు క్యాంపులకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ తమ కౌన్సిలర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేటీఆర్ అంటున్నారు. ఆయన మాటలు అనుమానాస్పదంగానే ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**దిగువస్థాయి క్యాడర్‌ను అదుపులో పెట్టుకోలేరా?**

తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్, ఇప్పుడు తన సభ్యులపై కనీస నియంత్రణ కోల్పోవడం ఆ పార్టీ భవిష్యత్తుకు పెను ప్రమాదకరంగా మారింది. గెలిచిన కొద్దిపాటి స్థానాలను కూడా కాపాడుకోలేకపోతే, ఆయా ప్రాంతాల్లో బీఆర్ఎస్ కేవలం అధికార పార్టీలకు ఒక అనుబంధ సంస్థలా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షంగా నిలబడాల్సిన సమయంలో, గెలిచిన నేతలు ఇలా పరాయి గూటికి చేరడం వల్ల ఓటర్లలో పార్టీపై విశ్వసనీయత సన్నగిల్లుతుంది. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికల్లో పార్టీకి కోలుకోలేని నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

**కేటీఆర్ పార్టీపై గట్టి పట్టు చూపించాల్సిన సమయం**

బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన దూకుడును కేవలం విమర్శలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ కట్టడిపై దృష్టి పెట్టాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ ఫలితాలు హంగ్ గా వచ్చిన 37 చోట్ల వ్యూహాత్మకంగా వ్యవహరించి పార్టీని నిలబెట్టాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. కానీ కేటీఆర్ తన నేతలను అదుపులో ఉంచుకోవడంలో విఫలమవుతున్నారనే సంకేతాలు వెళ్తున్నాయి. ఇది పార్టీ కేడర్‌లో తీవ్ర నైరాశ్యాన్ని నింపుతోంది.నతమ పార్టీ నేతలపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం, గెలిచిన అభ్యర్థులకు భరోసా కల్పించలేకపోవడం పార్టీ ఉనికికే ఎసరు పెడుతోంది. ఇప్పటికైనా పార్టీ హైకమాండ్ మేల్కొని, గీత దాటే నేతలపై కఠినంగా వ్యవహరించకపోతే.. నాయకత్వం చులకన అయ్యే అవకాశం ఉంది.

# తెల్లవారు జామున సముద్ర స్నానం చేస్తున్న భక్తులు.

**భారతీయ వెలుగు /శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా/ఫిబ్రవరి 16:**



శివరాత్రి సందర్భంగా భక్తులు జాగారం చేసి తెల్లవారుజామునే సముద్ర స్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఇవాళ కృష్ణపట్నం బీచ్ లో జిల్లా నలుమూల నుంచి భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్నానాలు చేసుకొని ఇసుకతో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేసుకున్నారు. భక్తుల కోసం కృష్ణపట్నం సమీపంలోని గ్రామవాసులు భక్తులకు ఉచిత అన్నదాన, నీటి సౌకర్యాన్ని కల్పించారు. అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల సౌకర్యార్థం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# చంద్రబాబుతో బిల్ గేట్స్ భేటీ..

- సచివాలయంలో కీలక సమావేశం
- అమరావతిలో రాష్ట్ర సచివాలయానికి చేరుకున్న బిల్ గేట్స్
- గేట్స్ బృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు, మంత్రులు
- ఆర్టీజీఎస్‌ను సందర్శించనున్న బిల్ గేట్స్

**భారతీయ వెలుగు ప్రతినిధి అమరావతి**



ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ భేటీ అయ్యారు. సోమవారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న బిల్ గేట్స్..అక్కడి నుంచి నేరుగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం వద్ద సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత వీరితో బిల్ గేట్స్ బృందం సమావేశమైంది.

ఈ సందర్భంగా బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్) ను సందర్శించనున్నారు. ఆర్టీజీఎస్ విధానాలు, అమలు తీరుతో పాటు సాధిస్తున్న ఫలితాలను గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరించనున్నారు. అలాగే గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో అమలు చేస్తున్న పలు ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై కీలక చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కొనసాగుతున్న సంజీవని ప్రాజెక్టు గురించి సీఎం బిల్ గేట్స్‌కు ప్రత్యేకంగా వివరించనున్నట్లు సమాచారం.

# సూడాన్‌లో పారామిలిటరీ దళాల

- అరాచకం.. 3 రోజుల్లో 6,000 మంది ఊచకోత
- సుడాన్‌లోని దార్ఫుర్‌లో పారామిలిటరీ దళాల మారణకాండ
- మూడ్రోజుల్లోనే 6,000 మందికి పైగా అమాయక పౌరుల హత్య
- రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అరాచకాలపై ఐరాస నివేదిక
- ఇవి యుద్ధ నేరాలు, మానవత్వంపై ఘోరాలని ఐక్యరాజ్యసమితి వెల్లడి



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**

సూడాన్‌లో పారామిలిటరీ దళాలు సృష్టించిన మారణకాండపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) సంచలన నివేదికను విడుదల చేసింది. గతేడాది అక్టోబర్ చివరిలో దార్ఫుర్ ప్రాంతంలో కేవలం మూడు రోజుల్లోనే రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) దళాలు 6,000 మందికి పైగా పౌరులను అత్యంత క్రూరంగా హతమార్చినట్లు తెలిపింది. ఈ హింస దిగ్భ్రాంతికరంగా ఉందని, ఇవి యుద్ధ నేరాలు, మానవత్వంపై ఘోరాలతో సమానమని ఐరాస మానవ హక్కుల కార్యాలయం తన నివేదికలో స్పష్టం చేసింది.

నార్త్ దార్ఫుర్‌లోని ఎల్-ఫాషెర్ నగరాన్ని స్వాధీనం చేసుకునే క్రమంలో ఆర్ఎస్ఎఫ్, దాని మిత్రపక్ష అరబ్ మిలీషియాలు ఈ ఘాతుకాలకు పాల్పడ్డాయని శుక్రవారం విడుదల చేసిన 29 పేజీల నివేదికలో వివరించింది. సామూహిక హత్యలు, లైంగిక దాడులు, చిత్రహింసలు వంటి అనేక అకృత్యాలకు పాల్పడ్డారని పేర్కొంది. యూనివర్సిటీ ప్రాంగణంలో ఆశ్రయం పొందుతున్న వారిపై కాల్పులు జరపడంతో పాటు, పారిపోతున్న వారిని కూడా వదలకుండా చంపేశారని తెలిపింది. చాలా సందర్భాల్లో జాతి ప్రాతిపదికన ఈ దాడులు జరిగాయని నివేదిక వెల్లడించింది.

సూడాన్ సైన్యానికి, ఆర్ఎస్ఎఫ్‌కు మధ్య ఏప్రిల్ 2023 నుంచి అంతర్యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఈ దాడులు జరిగాయి. “శిక్షలు పడవన్న ధీమానే హింస నిరంతరం కొనసాగేలా ప్రోత్సహిస్తోంది” అని ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ వోల్కర్ టర్క్ ఆవేదన వ్యక్తం చేశారు. 140 మంది బాధితులు, సాక్షులను ఇంటర్వ్యూ చేసి, శాటిలైట్ చిత్రాలతో సరిపోల్చి ఈ నివేదికను రూపొందించినట్లు ఐరాస తెలిపింది. ఈ మారణకాండపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులను అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ముందు నిలబెట్టాలని పిలుపునిచ్చింది.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

# ఏపీ వెల్త్ ఫండ్ ... గేమ్ ఛేంజర్ ఆలోచన!

**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026–27 వార్షిక బడ్జెట్‌లో ఏపీ వెల్త్ ఫండ్ పేరుతో ఒక వినూత్న ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చేసే గేమ్ ఛేంజర్ గా దీనిని అభివర్ణిస్తున్నారు. కానీ చాలా మందికి ఈ వెల్త్ ఫండ్ అంటే ఏమిటో అర్థం కావడం లేదు.

**ఏపీ వెల్త్ ఫండ్ అంటే ఏమిటి?**

సాధారణంగా దేశాలు తమ వద్ద ఉన్న అదనపు ఆదాయాన్ని లేదా విదేశీ మారక నిల్వలను భవిష్యత్తు అవసరాల కోసం పెట్టుబడిగా పెట్టేందుకు సావరిన్ వెల్త్ ఫండ్స్ ఏర్పాటు చేస్తాయి. ఇదే నమూనాను స్ఫూర్తిగా తీసుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఈ వెల్త్ ఫండ్ ను ప్రతిపాదించింది. అంటే, కేవలం అప్పుల మీద ఆధారపడకుండా, రాష్ట్రం తనకంటూ సొంతంగా ఆస్తులను, ఆదాయ వనరులను సృష్టించుకుని, వాటి ద్వారా వచ్చే లాభాలతో రాష్ట్రాన్ని నడిపించాలనేది దీని ప్రధాన ఉద్దేశ్యం.

**నిధుల సమీకరణకు ప్లాన్**

ప్రభుత్వం ఈ నిధిని రూ. 100 కోట్ల ప్రాథమిక మూలధనం తో ప్రారంభించనుంది. అయితే ఇది కేవలం



ప్రారంభం మాత్రమే. ఈ ఫండ్‌లోకి ప్రైవేటు ఈక్విటీ భాగస్వాములను, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తారు. ప్రభుత్వ భూములు, ఇతర ఆస్తులను ఈ ఫండ్‌లో భాగంగా చూపిస్తూ, వాటి ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తారు. ఇలా సేకరించిన నిధులను మౌలిక సదుపాయాల కల్పన, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి భవిష్యత్తు రంగాల్లో పెట్టుబడిగా పెడతారు. దీని ద్వారా వచ్చే డివిడెండ్లు లేదా లాభాలను తిరిగి రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తారు.

**దీర్ఘ కాలికంగా లాభం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం.. ప్రభుత్వం కేవలం పన్నుల మీద మాత్రమే ఆధారపడకూడదు, ఒక వ్యవస్థాపకుడిలా ఆలోచించి సంపద సృష్టి చేయాలి. ఒక కుటుంబం-ఒక వ్యవస్థాపకుడు అనే నినాదంతో ప్రతి ఇంటికీ ఆదాయం పెరగాలని, అదే సమయంలో రాష్ట్రానికీ శాశ్వత ఆదాయ వనరు ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది. ఐటీ రంగంలో గతంలో వచ్చిన సంస్కరణల ఫలితాలు ఇప్పుడు అనుభవిస్తున్నట్లుగానే, ఈ వెల్త్ ఫండ్ వల్ల వచ్చే 10–15 ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధిస్తుందని ప్రభుత్వం బలంగా నమ్ముతోంది.

**అమలులో ఎన్నో సవాళ్లు**

భారతదేశంలో ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి సాహసోపేతమైన అడుగు వేయడం ఇదే మొదటిసారి. అంతర్జాతీయంగా నార్వే వంటి దేశాల్లో ఇది సూపర్ హిట్ అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ వంటి లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో దీని అమలు సవాలుతో కూడుకున్నది. అమరావతి, విశాఖ వంటి నగరాల్లో ఉన్న ప్రభుత్వ భూముల విలువ పెరగడం, పారదర్శకమైన పెట్టుబడి విధానాలు ఉంటే ప్రైవేటు సంస్థలు ఆసక్తి చూపే అవకాశం ఉంది. అయితే రాష్ట్రం ఇప్పటికే భారీ అప్పుల్లో ఉండటం, రాజకీయ స్థిరత్వంపై పెట్టుబడిదారుల అంచనాలు ఈ ఫండ్ విజయాన్ని శాసిస్తాయి. కేవలం వంద కోట్లతో మొదలై వేల కోట్లకు చేరాలంటే పక్కా ప్రణాళిక, నిపుణులైన ఫండ్ మేనేజర్లు అవసరం.

# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**– టాలివుడ్ సినీ కొరియోగ్రాఫర్ యశ్వంత్**
**– జోన్ ఏ.జి.యం. నూర్ మహమ్మద్ అలి**

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 16:**
వికాసిత్ భారత్ లక్ష్యంతో నిర్వహించిన శ్రీ చైతన్య నారాయణగూడ జోన్ పరిధి లోని బ్రాంచ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు ఉప్పల్ శిల్పారామంలో ఘనంగా జరిగాయి. టాలీవుడ్ ఫిల్మ్ కొరియోగ్రాఫర్ యశ్వంత్ ముఖ్యఅతిథిగా పాల్గొని వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. శ్రీ చైతన్య నారాయణగూడ జోన్ ఏజీఎం నూర్ మహ్మద్ అలీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని, అప్పుడే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు. జోన్ ఏజీఎం నూర్ మహ్మద్ అలీ మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు, వినయాన్ని పెంపొందించే విధంగా



విద్యను బోధిస్తున్నామని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలికి తీస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలలో మొదటి ర్యాంకులో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల్లో మారుతున్న మనస్తత్వాన్ని మేల్కొల్పేందుకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్‌లు, పతకాలు, సర్టిఫికెట్‌లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శివాని పాఠశాల వార్షిక నివేదికను చదివారు. విద్యార్థులు ప్రదర్శించిన




సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా భరితంగా జరిగాయి. విద్యార్థులు విభిన్న కళలను ప్రదర్శించి అందరి ప్రశంసలను అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నారాయణగూడ జోన్ నిర్వహించింది. ఆర్.ఐ. వెంకట్, హిమాయత్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శివాని, హిమాయత్ నగర్ డీన్ రమేష్, బర్కత్‌పుర బ్రాంచ్ ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి, తార్నాక బ్రాంచ్ ప్రిన్సిపాల్ ప్రశాంతి, హబ్సిగూడ -2 ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, నాచారం బ్రాంచ్ ప్రిన్సిపాల్స్ శరణ్ జ్యోతి, వెంకట నర్సయ్య, నల్లకుంట బ్రాంచ్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ కీర్తి, మాలతి, షాలిని, జోన్ కో ఆర్డినేటర్లు రాజేంద్ర ప్రసాద్, పుల్లారావు, రవి, సుధ, అన్నపూర్ణ, కిషోర్, నారాయణగూడ జోన్ డీన్లు, ఇంచార్జ్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగులకు ఇంటికి చేరని రేషన్

**– నాలుగు నెలలుగా వృద్ధురాలికి రేషన్ కట్**

**భారతీయ వెలుగు,తూ..గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రాజమహేంద్రవరం):**

వృద్ధులు,వికలాంగులకు ఇంటికే సరుకులు పంపిణీ అని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నియోజకవర్గ కేంద్రం అనపర్తి ఏడవ వార్డులో అటకెక్కింది.ప్రభుత్వం స్పష్టమైన ఆదేశం ఇచ్చినప్పటికీ అది ఆదిలో హంసపాదు అన్న చందంగా తయారైంది.మంచం మీద నుండి లేవలేని వారికి,వృద్ధులు, వికలాంగులకు ఇంటికే సరుకులు అనే పంపిణీ కార్యక్రమం సక్రమంగా కొనసాగడం లేదు.ముఖ్యంగా అనపర్తి ఏడవ వార్డు లో గత నాలుగు నెలలుగా షాపుకు రాలేని వారికి రేషన్ సరుకులు పంపిణీ చేయలేదు.సాధారణంగా ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ ఐచేయాల్సినప్పటికీ కేవలం 10 వ తేదీ వరకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక ముఖ్యంగా అంతకు




ముందు వి ఆర్ ఓ వేలి ముద్ర వేస్తే వారి తరపు వారికి షాపు వద్ద రేషన్ ఇవ్వడం జరిగేది.అయితే
డీలర్ ని ఈ విషయం పై గతంలో ఒకసారి వివరణ అడగ్గా గతంలో ఉన్న విఆర్వో బదిలీ కావడం జరిగిందని ఇప్పుడు ఉన్న వీఆర్వో వేలుముద్ర వేసినా అవ్వడం లేదని పాత విఆర్ఓ పేరునే ఉండటం వలన షాపుకు రాలేని వారికి రేషన్ ఇవ్వలేక పోతున్నామని చెప్పడం గమనార్హం.గత నాలుగు నెలలుగా రేషన్ సరుకులు ఇవ్వకపోవడంతో రేషన్ కార్డు పోతుందేమోనని ఇలా జరిగితే పింఛను పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏడవ వార్డు పరిధిలో ఉన్న లేవలేని వారికి ఒకరిద్దరు వృద్ధులు, వికలాంగులకు పంపిణీ చేయకుండా రేషన్ పంపిణీదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.పై స్థాయిలో అన్ని సక్రమంగా జరిగి పోతున్నాయని అనుకోవడమే తప్ప కింది స్థాయి లో ప్రజలకు సక్రమరీతులో పథకాలు చేరడం లేదని అసంతృప్తి పలువురు వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా అనేక చోట్ల తూకం బయటకు కనపడకుండా లోపల తూకం తూచి రేషన్ లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందని దీంతో తూకం లో తేడా వస్తుందనే విమర్శలు తలెత్తుతున్నాయి. అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు రేషన్ కార్డు ఉన్న రేషన్ సరుకులు మాత్రం అందకపోవడం గమనార్హం.వీటిపై దృష్టి సారించాల్సిన అధికారులు రేషన్ దుకాణాల వైపు మాత్రం కన్నెత్తి కూడా చూడకపోవడం పట్ల ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 100 ఇయర్స్ గోల్డ్ ప్రైస్ హిస్టరీ ఇన్ ఇండియా

» భారతీయులకు భద్రమైన పెట్టుబడి బంగారం
» ప్రపంచంలోనే అత్యధిక బంగారం ఉన్న దేశం భారత్
» రూ.18 నుండి లక్షా 57 వేలు రూపాయల వరకు.. 100 ఏళ్ల బంగారం చరిత్ర ఇదే

**భారతీయ వెలుగు హైదరాబాద్**
'బంగారం'.. భారతీయులకు కేవలం ఆభరణం మాత్రమే కాదు, భద్రమైన పెట్టుబడి కూడా. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారాన్ని ఇష్టపడే దేశం భారత్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకప్పుడు వందల్లో ఉన్న పసిడి ధర.. ఇప్పుడు లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో గత 100 సంవత్సరాల బంగారం ధరల చరిత్రను పరిశీలిస్తే.. కాలానుగుణంగా దాని విలువ ఎంతగా పెరిగిందో స్పష్టంగా తెలుస్తుంది. పసిడి ధర రూ.18 నుంచి లక్ష 57 వేలకే చేరింది. బంగారం ధర 100 ఏళ్లలో ఎలా మారిందో ఓసారి చూద్దాం.



1925 ప్రాంతంలో 10 గ్రాముల బంగారం ధర కేవలం రూ.18--20 మధ్యలో ఉండేది. ఆ కాలంలో బంగారం విలువ తక్కువగా ఉండటానికి ప్రధాన కారణాలు ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, డిమాండ్ తక్కువగా ఉండటం, మార్కెట్ పరిమితులు 1940–1960 మధ్య కాలంలో
బంగారం ధరలు కొద్దిగా పెరిగినా పెద్ద మార్పు మాత్రం కనిపించలేదు.1950దశకంలో ధర రూ. 90–100 పరిధిలో ఉండేది. అయితే 1970ల తర్వాత ప్రపంచ ఆర్థిక మార్పులు, ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం కారణంగా పసిడి ధరలు భారీగా పెరగడం ప్రారంభమైంది. 1980లో బంగారం ధర సుమారు రూ.1,300 దాటడం పెద్ద మైలురాయిగా నిలిచింది.1990ల నుంచి 2000ల వరకు బంగారం
పెట్టుబడిదారులకు ఆకర్షణీయ ఆస్తిగా మారింది. 1995 ప్రాంతంలో ధర దాదాపుగా రూ.4,500 ఉండగా 2000 నాటికి రూ.4,400--4,700 మధ్యలో ఉంది. ఆ తర్వాత ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు, డాలర్ మార్పిడి విలువలు, పెట్టుబడిదారుల ఆసక్తి పెరగడం వల్ల పసిడి ధరలు వేగంగా పెరిగాయి. 2010 వరకు రూ.18, 500గా ఉంది. 2010 తర్వాత బంగారం ధరల పెరుగుదల మరింత స్పష్టంగా కనిపించింది. 2010లో రూ.18,500 ఉన్న ధర 2020 నాటికి రూ.48,000 దాటింది. ఇటీవల సంవత్సరాల్లో ఊహించని రీతిలో పెరిగింది. 2024 వరకు రూ.78,000 వరకు చేరడం గమనార్హం. అంటే ఒక శతాబ్దంలో బంగారం విలువ వందల రెట్లు పెరిగింది.ఇక 2025, 2026లో ఊహించని రీతిలో పెరుగుతూ పసిడి ధరలు ఆకాశానికి తాకాయి. ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర లక్ష 57 వేలుగా ఉంది.

# అభివృద్ధి ఫలాలందించేందుకు నిరంతర కృషి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**– రూ.కోటి 80 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
గత ప్రభుత్వంలో అభివృద్ధి నిర్వీర్యం అయిందని అందుకే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు నేడు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తిలో రూ. కోటి 53 లక్షలు, దుప్పలపూడిలో రూ. 25 లక్షల వ్యయంతో చేపట్టే సిసి రోడ్లు, బీటీ రోడ్లు, మెటల్ రోడ్లు పనులకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తిలో నరేగా నుండి 56 లక్షలు, గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు 98 లక్షలు, దప్పలపూడిలో నరేగా 25 లక్షలు వ్యారసి కోటి 80 లక్షల వ్యయంతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ఈ నెలాఖరుకు పూర్తి చేసి ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. మీ అవసరం తీర్చడం కోసమే మాకు బాధ్యత అప్పగించారని ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ ముందుకెళ్లడం జరుగుతుందని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా భావించి సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, అనపర్తి సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సర్పంచులు గొల్లు హేమ తులసి (కుతుకులూరు)గిరడా గంగాభవాని(రామవరం), ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, కర్రి వెంకట రామారెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వర ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**జహీరాబాద్, భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 16:**
మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భక్త మార్కండేశ్వర మందిరంలో సోమవారం ఉదయం ఆలయ అర్చకులు వేణు భట్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ దంపతుల ద్వారా ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా రాత్రి 12 గంటల నుండి లింగోద్భవ సమయంలో వేద బ్రాహ్మణోత్తములచే మహాన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం కార్యక్రమాలను గడ్డం సరిత,గోపాల్ దంపతులు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పండాల్ ప్రభు, దండి విట్టల్ , ప్రణాళిక సంఘం సభ్యులు సోమచంద్రశేఖర్, సభ్యులు గద్దె వెంకటేశం, అప్పం శ్రీకాంత్ , అప్పం రమేష్, యెన్నం ప్రకాష్, యెన్నం రఘు,మేనేజర్ నీలిరాజేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలనలో సొంతింటి కల సాకారం ఇంద్రమ్మ రాజ్యంలో లబ్ధిదారులకు గృహ మంజూరు



**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి :ఫిబ్రవరి 16**
ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంద్రమ్మ రాజ్యంలో పేద ప్రజల సొంతింటి కల ఒక్కొక్కటిగా సాకారం అవుతోంది. బంట్వారం గ్రామానికి చెందిన మైస గళ్ల అపర్ణకు ఇంద్రమ్మ గృహం మంజూరు కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గృహ నిర్మాణం ప్రారంభానికి సూచకంగా స్థలంలో సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ ముఖ్యంగా పాల్గొని గృహ పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తోందని, ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు దొరేటి సుధాకర్, వార్డు సభ్యుడు రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అల్లంపల్లి శ్రీనివాస్, సిద్ధిరాములు, ప్రభాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధిదారురాలు అపర్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలుమెరుగుపడతాయని, ప్రభుత్వం చేపట్టిన ఈ సంక్షేమ కార్యక్రమం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని గ్రామ నాయకులు పేర్కొన్నారు. ఇంద్రమ్మ పథకం ద్వారా మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇళ్లు మంజూరు కావాలని వారు ఆకాంక్షించారు.

# విశాఖ డెయిరీ పాల ధరల పెంపు.. నేటి నుంచే అమలు

**ఏపీలో విశాఖ డెయిరీ వినియోగదారులకు షాక్**
ఇచ్చింది. పాల ధరలను స్వల్పంగా పెంచుతూ యాజమాన్యం ఆదివారం నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరల ప్రకారం అర లీటరుపై రూ. 1, లీటరు పై రూ. 2 చొప్పున అదనపు భారం పడనుంది. పెరిగిన రవాణా, ప్యాకింగ్, నిర్వహణ ఖర్చుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది.ఈ కొత్త ధరలు సోమవారం నుంచే అమల్లోకి రానున్నాయి.



భారతీయ వెలుగు
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

## రాష్ట్ర వక్ఫ్ బోర్డులో రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులను తిరిగి విధులలో తీసుకోకూడదు గౌరవనీయ హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు



**భారతీయ వెలుగు/ ఎస్. పి. ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా.**
నెల్లూరు జిల్లాకు చెందిన ఖాజాపీర్ దర్గా ముతవల్లి శ్రీ రాజు రఫాత్ హుస్సేని గారు నేడు రాష్ట్ర వక్ఫ్ బోర్డు లో రిటైర్డ్ అయిన అధికారులను తిరిగి కాంట్రాక్ట్ పద్ధతిలో లో నియమించడం పట్ల వారి ద్వారా వక్ఫ్ సంస్థలకు జరిగే నష్టము గురించి అభ్యంతరాలు తెలియజేస్తూ రాష్ట్ర హైకోర్టుకు ఫౌ 4412/2026 పిటిషన్ దాఖలు చేశారు.
సీనియర్ న్యాయవాది శ్రీ వి. వేణుగోపాల్ గారు వాదోప వాదనలు వినిపించిన తర్వాత రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వక్ఫ్ బోర్డులో హెరిడిటీ ముత్తువల్లీలు గా ఉండడం చట్టపరంగా సరైనది కానీ హెరిడిటీ ఉద్యోగులుగా ఉండడం సరైన కాదు అని మత పెద్దల , ముతవల్లీలు సబ్జా దేనష్మిన్ను, ఆలోచనలకు ఈరోజు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులతో ఎంతో సంతోషకరమైన వాతావరణ ఏర్పడింది.అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ వక్ఫ్ బోర్డ్ లో రిటైర్డ్ అయిన పాత ఉద్యోగులను తిరుగు నియమించుకుని వారికి నెలకు 40 నుంచి 50 వేల జీతాలు ఇవ్వడం దుశ్చర్య అని ఆంధ్రప్రదేశ్ లోని సజ్జద నాషీన్ లు మరియు ముత్తవల్లిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పూర్తి వివరాలు కోర్టు ప్రొసీడింగ్స్ లో పొందు పరచారు.

## వైభవంగా లింగోద్భవ పూజలు

**భారతీయ వెలుగు,హైదరాబాద్,ఫిబ్రవరి 16:**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి ఆలయాల్లో లింగోద్భవ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. లింగోద్భవ మూర్తికి అర్ధరాత్రి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. కాచిగూడ నెహ్రూనగర్ లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో భక్తులు లింగోద్భవ వేళ దీపాలు వెలిగించి హారతులు ఇచ్చారు. సర్వేశ్వరుడు



మహా లింగాకృతునిగా ఆవిర్భవించిన సమయాన్ని లింగోద్భవంగా ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. కాచిగూడలోని శివాలయాల్లో ఏక రుద్రాభిషేకం, కళ్యాణోత్సవంతో పాటు లింగోద్భవ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు.తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నేత, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ సమస్యల వెల్లువా

**భారతీయ వెలుగు శేర్లింగంపల్లి ప్రతినిధి**




శేర్లింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు నర్సింగ్ ,అమెన్పూర్ , పటాన్చెరువు, మియాపూర్ శేరిలింగంపల్లి సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 24 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 5, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 8, నర్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 3 , మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 5 మరియు అమెన్పూర్ సర్కిల్ 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## తాడిమర్రి మండలంలో కాటి కోటేశ్వరి స్వామి ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

» జిల్లా సతీష్ కుమార్ సూచనలతో ప్రశాంతంగా ముగిసిన ఉత్సవాలు
» హేమంత్ కుమార్, పరిటాల శ్రీరామ్ సమన్వయంతో వివాదాలకు తావులేకుండా వేడుకలు
» దప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ భక్తి పరవశం
» ప్రతి ఏటా వివాదాలకు చెక్ -- ఈసారి విజయవంతంగా పూర్తైన కాటి కోటేశ్వరి శివరాత్రి ఉత్సవాలు

**భారతీయ వెలుగు సత్య సాయి జిల్లా ప్రతినిధి**
శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం చిల్లవారి పల్లి కాటి కోటేశ్వరి స్వామి ఉత్సవాలు ఈసారి అత్యంత అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించబడ్డాయి.



జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,సూచనల మేరకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులు ఏకమై పోలీస్ బలగాల మధ్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



దప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ భక్తి పారవశ్యంతో జరిగిన ఈ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సాగాయి.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రతి ఏటా ఏదో ఒక వివాదం తలెత్తుతూ ఉండేదని,అయితే ఈసారి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, మరియు టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఇచ్చిన సూచనలు,పోలీస్ శాఖ సమన్వయం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

# శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా సాతా ప్రవీణ్ కుమార్ ప్రమాణస్వీకారం...









» వైస్ చైర్ పర్సన్ గా జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి ప్రమాణస్వీకారం...

**శంకర్ పల్లి మున్సిపల్ భారతీయ వెలుగు ఫిబ్రవరి 16**
శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా సాత ప్రవీణ్ కుమార్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. వైస్ చైర్ పర్సన్ గా జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు కౌన్సిలర్ గా ఎన్నికైన1 వ వార్డు కౌన్సిలర్ ఆనందరావు ఎర్ర,2 వ వార్డు కౌన్సిలర్ గా బిసోల సంధ్యారాణి అశోక్ కుమార్,3 వ వార్డు కౌన్సిలర్ గుండ గిరిజ చంద్రశేఖర్,4 వ వార్డు కౌన్సిలర్ గా మణికొండ లలిత,5 వ వార్డు కౌన్సిలర్ గా భానూరి కృష్ణ,6 వ వార్డు కౌన్సిలర్ గా వన్నేపాగా ఉషా కిరణ్ విజయ్ కుమార్,7 వ వార్డు కౌన్సిలర్ గా ప్రశాంత్,8 వ వార్డ్ కౌన్సిలర్ గా పీచరి అఖిల,9 వ వార్డు కౌన్సిలర్ గా వాకిటోళ్ళ గణేష్,10 వ వార్డు కౌన్సిలర్ గా రాజండ్ల వసంత,11 వ వార్డు కౌన్సిలర్ గా పైమూదా బేగం,12 వ వార్డు కౌన్సిలర్ గా దండు రాజేశ్వర్,13 వ కౌన్సిలర్ గా చాకలి అశోక్ ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం 11 గంటలకు రజస్వ మండలాధికారి, చేవెళ్ల ప్రీ సైడింగ్ అధికారి కె. వెంకట్ రెడ్డి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. తదుపరి మధ్యాహ్నం 12.30 గంటలకు చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ కొరకు శంకర్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఉపస్థితి అయిన సభ్యులు మొత్తం 15 మంది ఈ ప్రమాణ స్వీకారానికి హాజరు అయ్యారు. ఒక అభ్యర్థిని చైర్ పర్సన్ పదవికి ఎన్నుకోవాల్సి ఉండగా ఒకే ఒక నామినేషన్ వార్డ్ నెంబర్ 15 నుండి సాత ప్రవీణ్ కుమార్ తండ్రి సా త ఆత్మనిగం మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారి ప్రకటించారు. అలాగే తదుపరి ఒక అభ్యర్థిని వైస్ చైర్మన్ పదవికి ఎన్నుకోవాల్సి ఉండగా ఒకే ఒక నామినేషన్ వార్డు నెంబర్ 14 నుండి జూలకంటి శ్వేత భర్త పాండురంగారెడ్డి



నీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నిక అధికారి ప్రకటించారు. అనంతరం చైర్ పర్సన్ గా సాత ప్రవీణ్ కుమార్ ను, వైస్ చైర్ పర్సన్ గా జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి లను అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ యోగేష్ పాల్గొన్నారు.

# కొలువులు ఎక్కిన కొత్త ఛైర్పర్సన్స్ వికారాబాద్ నాలుగు మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిక్ జైన్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో, వికారాబాద్, ఫిబ్రవరి:16,**
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ల నందు గెలుపొందిన సభ్యులతోఅధికారులు, ప్రమాణ స్వీకారం చేపించారు. వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ ల ప్రత్యేక సమావేశాలు సోమవారం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన, ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మార్గ–నిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ మున్సిపల్ సమావేశానికి అదనపు కలెక్టర్ సుధీర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, కొడంగల్ మున్సిపాలిటీకి అదనపు కలెక్టర్ రాజేశ్వరి,తాండూర్ మున్సిపాలిటీ కి డిఆర్ఓ మంగీ లాల్, పరిగి మున్సిపాలిటీ కి ఆర్డిఓ వాసు చంద్ర బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలో కి చేరుకోగా, తెలుగు అక్షరమాల ను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యుల హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు.
మధ్యాహ్నం 12.30 గంటలకు ఎన్నికల నిబంధనలకు కట్టుబడి కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక







ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అనన్య ను బలపర్చారు. సభ్యుల తో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఇదే తరహాలో కొడంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్.ఎం. ప్రశాంత్ కుమార్, వైస్




చైర్ పర్సన్ గా మూడవత్ శంకర్,, పరిగి లో మున్సిపల్ చైర్ పర్సన్ గా కుడుముల రజిత, వైస్ చైర్ పర్సన్ గా హనుమంతు,తాండూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ, వైస్ చైర్ పర్సన్ గా అబ్దుల్ రాజాక్ లను ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటన లకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వికారాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

## అన్నదానం... ఎంతో పుణ్యకార్యం ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే శ్రీరామచంద్రనాయక్

**భారతీయ వెలుగు, మహబూబాబాద్,ఫిబ్రవరి16:**
అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అలాంటిది పది మందికి పంచి పెట్టడమే మహాదానమని ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్యే శ్రీరామచంద్ర నాయక్ అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని ఆయన పేర్కొన్నారు. కురవి భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పండుగ సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవిలో శ్రీ వీరభద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో పుణ్యమైందని అన్నారు. ఓ సంస్థను స్థాపించి... గత 10



సంవత్సరాలుగా విజయవంతంగా అన్నదానం నిర్వహించడం ఆషామాషీ కాదన్నారు., ఎంతో సేవా తత్పరరత ఉన్నవారికే అది సాధ్యం అవుతుందన్నారు. కురవి శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు చరిత్రలో ఓ మైలురాయి అని



అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత దానధర్మాలకు కేటాయించాలని సూచించారు. అన్నింటికంటే దైవ కార్యంలో నిమగ్నులవ్వడం కొందరికే వీలవుతుందని, అ కొందరిలో శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు అందిస్తున్న సేవ ఆదర్శప్రాయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన, హాజరైన ప్రముఖులను ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తాము కేవలం నిమిత్త మాత్రులమేనని, అంతా దైవానుగ్రహమేనని తెలిపారు. బంధుమిత్రుల, దాతల సహకారం తమలో సేవాభావాన్ని పెంచిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కె. రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎస్.సత్యనారాయణ, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, ఉత్సవ కమిటి సభ్యులు కాసుల మల్లికార్జున్, డి. జనార్ధన్ రెడ్డి, శ్రీ వీరభద్రసేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్, కాసుల శ్వేత, శకుంతల, నర్రా దేవేందర్, విజయ్ భారతి, కొండూరు వినోద్ కుమార్, సంజన, విశ్వనాథం, విజయ, సంధ్య, శ్యామ్, అండాలు, రాణి, కాసుల రమణ, స్రవంతి, కాసుల మల్లికార్జున్, స్వాతి, కాసుల చంద్రుడు, లక్ష్మీ, మౌనిక, నర్రా సాయి, కిషోర్, శివాని, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లి లులు హైపర్ మార్కెట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని హైదరాబాద్ లులు హైపర్ మార్కెట్ సేవా కార్యక్రమం చేపట్టింది. కేపీహెచ్ బీ కాలనీ ఫేజ్–3 లోని శ్రీ వర సిద్ధి వినాయక ఆలయం వద్ద భక్తులకు లులు హైపర్ మార్కెట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, హైపర్ మార్కెట్ డిప్యూటీ జనరల్ మేనేజర్



విశాల్ కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పండ్లతో 2500 ఫ్రూట్స్ బాక్స్ తయారు చేశామన్నారు. ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులకు వీటిని పంపిణీ చేసినట్లు చెప్పారు. లులు గ్రూప్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ



ముందుంటుందని తెలిపారు. గతంలోనూ బసవ తారకం ఆసుపత్రి వద్ద అన్నార్థులకు ఆహార పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సంతృప్తితో పాటు ఇతరులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లులు హైపర్ మార్కెట్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధన నా... పోలీస్ అధికారి పొరపాటా..?

- అధికార సభ్యులకు కుర్చీ వద్దకు కార్ అనుమతి
- ప్రతి పక్ష పార్టీల,నాయకుల విలేకరులపట్ల వివక్ష చర్చనీయాంశమైన పోలీసుల వ్యవహారం.!
- జిల్లా బాస్ క్రింది స్థాయి అధికారుల పై దృష్టి సారించాలని విజ్ఞప్తులు





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:16,**
తెలంగాణ రాష్ట్రము లో నిర్వహించిన ఎన్నికల నిబంధనలు జిల్లాల, పోలీస్ డివిజన్ల వారీగా వేరు -వేరు గా అమలుచేస్తారా అంటూ వికారాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గాల ప్రమాణ స్వీకారం ప్రాంగణంలో చోటు చేసుకున్న సంఘటనలు ఈ సంశయానికి తెరలేపింది. ఎన్నికలన నియమావాళి రాష్ట్రమంతా ఒకే విధానంలో పరిపాలన అమలుచెయాలి వికారాబాద్ డీఎస్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో పట్టణ సిఐ లు మున్సిపల్ ప్రధాన ప్రహరీ గేటు వద్ద పోలీసులు అభ్యర్థులను ప్రమాణ స్వీకారం భవనము లోనికి 150 మీటర్ల దూరంలో చెక్కింగ్ చేపట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీ కి చెందిన సభ్యులను వారి -వారి వాహనాల్లో చెక్కింగ్ చేయకుండానే ప్రమాణం స్వకారం భవనము గుమ్మము వరకు వెళ్ళినారని, ప్రతిపక్షాలు బిఆర్ఎస్, బీజేపీ సభ్యులకు ప్లాహరి గేటు బయట నే వాహనాలను నిలిపివేసి, ఐడి ప్రూఫ్ లు చూపించాలని, ఏపార్టీ మీది, ఎక్కడ నివసిస్తారు అంటూ అసంబంధ ప్రశ్నలతో కాలయాపన చేశారు. మహిళా సభ్యులను క్యూలో రావాలంటూ ఆదేశిస్తూ అనవసర రాధాంతం చేశారు. ఆదేశమయంలో వార్తలు సేకరించడానికి వచ్చిన పాత్రికేయులను అడ్డగించి మీకు అనుమతి లేదంటూ ఇక్కడినుండి వెళ్లాలని ఆదేశించారు.ప్రతి పక్ష పార్టీల,నాయకుల విలేకరులపట్ల వివక్ష చర్చనీయాంశమైనది. జిల్లా పోలీస్ బాస్ స్నేహా మెహ్రా ఈ విషయంలో క్రింది స్థాయి అధికారుల వ్యవహామ్ పై దృష్టి సరించాలని, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్ సభ్యులు, జిల్లా పాత్రికేయ సంఘాల నాయకులు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఎన్నికల నిభందనలు ఒక్కేటే విధంగా ఉండాలి కదా రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో విలేకరులను ప్రమాణ ప్రాంగణం లోకి /సభ్యుల సమావేశం హలులోకి అనుమతిస్తే వికారాబాద్ లో పోలీసులు ఈ వివక్ష ఎందుకు చూపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. అక్కడ ఇవ్వొచ్చు ఇక్కడ కుదరదు అంటూ డి ఎస్ పి సమాధానం ఇవ్వడంతో పాత్రికేయులు రోడ్డుపై నిరసనలు తెలిపారు.సమావేశానికి ముఖ్య అతిథిగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హాజరుకాగా, అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు కాన్వాయ్‌తో లోపలికి వెళ్లినట్లు సమాచారం. అయితే అనంతరం కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులను పోలీసులు అనుమతి లేదంటూ నిరకరించడానికి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు జారిచేశారా అని వాపోయారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**"ఫార్త్ ఎస్టేట్ పరువు తీస్తున్న పాలక వర్గాలు"**

నాడు బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభానికి కాలం చెల్లినట్లేనా అంటూ విద్యావేత్తలు, పరిశీలకులు, సీనియర్ పాత్రికేయులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పత్రికలు పాలకులకు ప్రజలకు అనుసంధానంగా పనిచేస్తూ ఇటు క్షేత్ర స్థాయిలో ప్రజాసమస్యలు గుర్తించి పాలక వర్గాలకు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం మార్గాన్ని చూపే పాత్రికేయుల పట్ల అధికారం చేతిలో ఉన్నప్పుడు దండనలు, ఓడినప్పుడు మద్దతుకోసం పొగడటం పరిపాటిగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ సమయంలో కళం సైనికులని, మీ పోరాట త్యాగం మరువమని పొగిడిన కేసీఆర్ అధికారం చేపట్టాక కంటి తుడుపుగా విధినిర్వహణలో అక్రిడేషన్ ఉన్నవారు. మృతికి లక్ష రూపాయలు ఇచ్చారు. సాధారణ అధికార సమావేశాల్లో పాల్గొన వద్దనే నియంత మాదిరిగా నిభందనాలు విధించారు. అప్పట్లో కాంగ్రెస్ భాస్ గా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అదే పాత చింతకాయ పచ్చడి కేసీఆర్ చెప్పినట్టు మాటలు చెప్పాడు. పాత్రికేయులకు వారి -వారి సంస్థల ద్వారా జీతాలు ఇప్పిస్తా అన్నారు. మరిచిపోయారు. అధికారం రాగానే పోర్త్ ఎస్టేట్ ను కాపాడుతా అంటూనే అందులో పనిచేసే విలేకరుల నడ్డివిరిసే జిఓ లు, చట్టాలను అమలు పరచిన సంఘటనలు జరిగాయి. తాజాగా మున్సిపల్ సాధారణ సమావేశం లో అంత గొప్యత గల అంశాలు ఏమీ ఉన్నాయని ప్రశ్నలు తేలేత్తు తున్నాయి. విలేకరులు అంటే అనుసంధానం చేసే సామాన్య వ్యక్తులుగా పరిగనించాలి కానీ, దేశ రక్షణ సమాచారం ఇతర దేశాలకు చేరవిశే గుడాచారుల గా ప్రభుత్వాలు పరిగణించడం బాధకల్గిస్తున్న అంశమని పాత్రికేయులు మదన పడుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అలోచించి మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ సమావేశాలు, జిల్లా సమీక్షా సమావేశాలు కలెక్టర్, ఎస్పీ లు నిర్వహించే సాధారణ సమావేశాలకు అనుమతులు కల్పించాలని పత్రికా, మీడియా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలులో ప్రభుత్వం విఫలం

- తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ నియామకం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 16**
బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య సోమవారం నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేసి అమలు చేయరా అని ప్రశ్నించారు. రాజ్యాంగ బద్దమైన హక్కులను పాలకులు కాలరాస్తున్నారని, బీసీ వ్యతిరేఖ దోరణి విడనాడి.. బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ లకు ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లె నుంచి పట్నం వరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జైల్లో క్షీణిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం...

- మాజీ క్రికెటర్ల ఆందోళన
- కంటి చూపు కోల్పోతున్న ఇమ్రాన్
- తక్షణం వైద్యం అందించాలని మాజీ క్రికెటర్ల డిమాండ్
- రాజకీయాలు పక్కనపెట్టి మానవత్వంతో స్పందించాలని విజ్ఞప్తి



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ దిగ్గజం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం విషయంలో పాక్ మాజీ క్రికెటర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైలులో అనారోగ్యంతో బాధపడుతున్న తమ 'కెప్టెన్'కు తక్షణమే అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయాలను పక్కనపెట్టి, ఒక జాతీయ హీరోగా ఇమ్రాన్‌కు దక్కాల్సిన గౌరవం, వైద్యం అందించాలని వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్ వంటి మాజీ స్టార్లు సోషల్ మీడియా వేదికగా గళమెత్తారు.
అసలేం జరిగిందంటే, అడియాలా జైలులో శిక్ష అనుభవిస్తున్న 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ తన కుడి కంటిలో 85 శాతం చూపును కోల్పోయినట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. రక్తం గడ్డకట్టడం వల్ల 'సెంట్రల్ రెటినల్ వీన్ ఆక్లూజన్' అనే తీవ్రమైన సమస్య తలెత్తినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయనకు కేవలం 15 శాతం దృష్టి మాత్రమే మిగిలి ఉందని తెలియడంతో ఆయన అభిమానులు, క్రీడాలోకం దిగ్భ్రాంతికి గురైంది.
2023 సెప్టెంబర్ నుంచి ఇమ్రాన్ ఖాన్ జైలులో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. గత ఏడాది అక్టోబర్ నుంచే కంటి సమస్యలతో బాధపడుతున్నా, జైలు అధికారులు నిర్లక్ష్యం చేశారని ఆయన కుటుంబ సభ్యులు, న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం పాకిస్థాన్ సుప్రీం కోర్టు దృష్టికి వెళ్లడంతో, కోర్టు ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించారు.
ఈ వార్త తెలియగానే పాక్ క్రికెటర్లు స్పందించారు. "రాజకీయాలను పక్కన పెట్టి చూస్తే.. ఆయన మా జాతీయ హీరో. 1992 ప్రపంచ కప్ గెలిపించారు. క్యాన్సర్ హాస్పిటల్ కట్టించారు. అలాంటి వ్యక్తికి సరైన చికిత్స అందించాలి" అని వకార్ యూనిస్ భావోద్వేగంగా కోరారు. షాహిద్ అఫ్రిది, రమీజ్ రాజా వంటి అనేక మంది మాజీ ఆటగాళ్లు కూడా మానవతా దృక్పథంతో స్పందించి, మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఘనంగా శ్రీ మహా శివరాత్రి జాగరణ మహోత్సవ వేడుకలు

- రహీంపుర ప్లే గ్రౌండ్ లో శివ నామస్మరణలతో వెల్లే విరిసిన ఆధ్యాత్మిక శోభ

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 16**
శ్రీ మహాశివ రాత్రి జాగరణ మహోత్సవం ఆదివారం రాత్రి రహీంపురా ప్లే గ్రౌండ్ లో అత్యంత వైభవంగా జరిగింది. గత 15 సంవత్సరాలు గా శ్రీ మహాశివ రాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. మహాశివ రాత్రి సందర్భంగా జాగరణ లో పలు కార్యక్రమాలు భక్తులను పరవశింప జేశాయి. వేదిక పై వివిధ దేవతా మూర్తుల ప్రత్యేక పూజల అనంతరం జై భవాని కీర్తన్ మండల్ ద్వార భజనలు జరిగాయి. ఢిల్లీ కి చెందిన మౌంటీ నటరాజ్ గ్రూప్ వివిధ దేవతా మూర్తుల వేశాధారనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంకు ముఖ్య అతితిగా ఎంఎల్ సి బొగ్గారపు దయానంద్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, పూస్తే శ్రీకాంత్, సామాజిక వేత ఠాగూర్ గోపాల్ సింగ్, బద్రి సింగ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, శశి కల కృష్ణ, మంగళాట్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, బాస్ మాజీ అధ్యక్షులు, క్యాతం రాధాకృష్ణ, సేవా సమితి ప్రధాన కార్యదర్శి రాజన్ కుమార్, కోశాధికారి రంజిత్ కుమార్, అదనపు కోశాధికారి రాజేందర్ సింగ్, ఆర్గనైసింగ్ కార్యదర్శి తోట శ్రవణ్ కుమార్, సలహాదారులు, రవీందర్ సింగ్, శ్రీధర్ బాబు, సత్యనారాయణ, సచిన్ రాజ్ సింగ్, శ్రీధర్ బాబు, సత్యనారాయణ, డి శైలేందర్ సింగ్, గోపాల్ సింగ్, వరప్రసాద్, శ్రీనివాస్, కే నరేష్ గుప్తా, శివ, యాద శ్రీనివాస్ గుప్తా, బ్లరాజ్ గౌడ్, నర్సింలూ గుప్తా, ఐలేన్ గౌడ్, హరీష్, పాండు తదితరులు పాల్గొన్నారు., ఈ సందర్భంగా భక్తులకు, అన్న ప్రసాద వితరణ చేశారు.





# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు.భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది.
మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ? ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు.గత వారం భారత్?-అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్? పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై 18 శాతం సుంకాలను వర్తింపజేయనుంది. అయితే ఒప్పందం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి వస్తువులపై అమెరికా విధించిన సుంకాలు తొలగిపోనున్నాయి.

# వైభవంగా లింగోద్భవ పూజలు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 16**
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి ఆలయాల్లో లింగోద్భవ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. లింగోద్భవ మూర్తికి ఆర్ధరాత్రి ఏకాదశ అభిషేకాలు నిర్వహించారు. కాచిగూడ నెహ్రూనగర్ లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో భక్తులు లింగోద్భవ వేళ దీపాలు వెలిగించి హారతులు ఇచ్చారు. సర్వేశ్వరుడు మహా లింగాకృతునిగా ఆవిర్భవించిన సమయాన్ని లింగోద్భవంగా ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. కాచిగూడలోని శివాలయాల్లో ఏక రుద్రాభిషేకం, కళ్యాణోత్సవంతో పాటు లింగోద్భవ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు.తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నేత, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ

- మున్సిపల్ ఛైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య







**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 16**
పరకాల మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కౌన్సిలర్ ల చేత పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్ లను మున్సిపల్ కమిషనర్ అంజయ్య, అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ లకు ధ్రువపత్రాలను అధికారులు అందజేశారు. ముందుగా నూతన కౌన్సిలర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగగా అనంతరం పురపాలక ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. చైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నికకు కౌన్సిలర్ల నుండి ప్రతిపాదనలు అధికారులు ఆహ్వానించారు. ముందుగా ఛైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్ ను కౌన్సిలర్ లు ప్రతిపాదించి బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ను ఎన్నుకున్నారు. చైర్మన్ గా పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్ పర్సన్ గా ఏకు దివ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, టిపిఓ సుష్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెళ్ళొస్తాం భీమన్న..



» చల్లగా బతికితే మళ్ళోస్తాం..
» భీమన్నకు భక్తుల మొక్కులు
» స్వస్థలాలకు బయలుదేరిన భక్తులు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామిని మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులు దర్శించుకుని తరించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సమేతంగా ఆనందభరితంగా ముల్లె మూటలు పిల్లాపాపలతో వెనుదిరిగారు. దర్శనం ముగించుకుని బయలుదేరే సమయంలో "మల్లొస్తాం రాజన్న" అంటూ స్వామివారిని మరోసారి దర్శించుకోవాలని మనసులో కోరికతో స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అయ్యారు.

### భక్తుల జాగరణ

మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ ఆవరణతోపాటు, పార్కింగ్ స్థలంలో భక్తుల జాగరణ ఘనంగా కొనసాగింది. రాత్రంతా భక్తులు స్వామివారి నామస్మరణలో మునిగిపోయి భజనలు, కీర్తనలు చేస్తూ జాగరణ నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా ఓంకార నాదంతో మార్మోగగా, శివ భక్తుల భక్తి భావం ప్రత్యేకంగా కనిపించింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహిస్తూ భక్తులు రాత్రంతా నిద్ర మానుకుని శివుని కటాక్షం కోసం ప్రార్థనలు చేశారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న భక్తులు జాగరణలో పాల్గొని, శివనామస్మరణతో ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. "ఓం నమః శివాయ" నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగుతూ, శివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా సాగాయి.

### భక్తుల మొక్కులు

భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనంలో నైవేద్యం వండి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నగరేశ్వర ఆలయాన్ని సైతం సందర్శించారు.

### నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి దర్శనం

శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నాంపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ సోమవారం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న వారు మొక్కులు చెల్లించుకుని స్వామివారి కటాక్షం కోసం ప్రార్థించారు. దేవాలయ ప్రాంగణం భక్తి నినాదాలతో మార్మోగగా, భక్తులు



క్రమబద్ధంగా క్యూలైన్లలో నిలబడి స్వామివారి దర్శనం పొందారు. దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులతో సంతోషంగా వెనుదిరిగారు. ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తుల సందడి ప్రత్యేకంగా కనిపించింది.

### తాత్కాలిక బస్టాండ్

మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో జగిత్యాల రోడ్ లో ఇండియన్ గ్యాస్ గోదాం ముందు తాత్కాలిక బస్టాండ్ ను ఏర్పాటు చేశారు. నిజామాబాద్, ఆర్మూర్, మెట్ పల్లి, కోరుట్ల తదితర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు తాత్కాలిక పందిళ్లతో బస్టాండ్ ను నెలకొల్పారు. భీమన్నను దర్శించుకున్న భక్తులు తిరుగు ప్రయాణంలో తాత్కాలిక బస్టాండులో బస్సు ఎక్కి వారి స్వస్థలాలకు ప్రయాణం మొదలుపెట్టారు.

### 5000 మంది ఉద్యోగులతో జాతర నిర్వహణ

భీమేశ్వర స్వామి సన్నిధిలో జరిగిన మహాశివరాత్రి జాతరను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ 5000 మంది వివిధ శాఖల ఉద్యోగులతో జాతరను సక్సెస్ చేశారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, విద్యుత్, మున్సిపల్, అగ్నిమాపక, ఆర్‌డబీ తదితర శాఖలకు చెందిన సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. రద్దీ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు, సమాచార కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

### పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ

జాతర సందర్భంగా పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, తాత్కాలిక వసతి గృహాల వద్ద శుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టారు. చెత్త సేకరణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం మురుగును తొలగించే చర్యలు తీసుకున్నారు. తాగునీటి సదుపాయాలు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడి, ఫినాయిల్ పిచికారీ నిర్వహించారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు పారిశుధ్య విభాగం సిబ్బంది అహర్నిశలు కృషి చేశారు.

### పోలీసుల పటిష్ట భద్రత

జాతర సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆధ్వర్యంలో పోలీస్ శాఖ భద్రతా చర్యలు చేపట్టింది. ఆలయ పరిసరాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, జాతర ప్రాంగణంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు.
ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునేలా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులపై సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని అణువణువు పరిశీలించారు. జాతర ప్రశాంతంగా సాగేందుకు పోలీస్ అధికారులు పహారా కాస్తూ, భక్తులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర పోలీస్ నిఘాలో జరిగింది.

# ప్రజలు మాకు పాస్ మార్కులు ఇచ్చారు

» 10 ఏళ్లలో లేని అభివృద్ధి రెండేళ్లలో చూపించాం
» ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
» చైర్మన్ గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ గా నరాల శేఖర్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మాకు పాస్ మార్కులు ఇచ్చారని, పదేళ్లలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపించామని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఆది పాల్గొన్నారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్ గా పుల్కం రాజు, వైస్ చైర్మన్ గా నరాల శేఖర్ ఎన్నిక అనంతరం భీమేశ్వర స్వామిని పాలకవర్గ సభ్యులతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏకైక కౌన్సిలర్ నుండి నేడు మున్సిపల్ పీఠం కైవశం చేసుకున్నామని, గత ప్రభుత్వం చేయని పనులు మేము రెండు



సంవత్సరాలలో పూర్తి చేసిన పనుల గురించి చెప్తూ ఓటు అడిగామని, పట్టణ ప్రజలు మేము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మాకు పట్టం కట్టారని, మాపై ఇంకా బాధ్యత పెరిగిందని, ఎన్నికల్లో మా అభ్యర్థులు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి చేయడమే మా ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి దిశగా ముందుకు పోతామని, మమ్మల్ని ఆశీర్వదించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### పట్టణంలో ర్యాలీ

మున్సిపల్ లో చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం గెలుపొందిన కౌన్సిలర్లతో ఓపెన్ టాప్ జీప్ పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పురవీధుల గుండా ప్రజలకు అభివాదం చేస్తూ, కార్యకర్తల నినాదాల మధ్య ర్యాలీ నిర్వహించారు.

## రామగుండం మేయర్/డిప్యూటీ మేయర్ ఎన్నికకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 16:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్‌లు కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ఎన్నికల



ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.
ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో కూడా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.
ఈ బందోబస్తులో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొనా

# రామగుండం కార్పొరేషన్ మేయర్ గా స్వామి, డిప్యూటీ మేయర్ గా ఎల్లయ్య

» 60 మందిలో 49 మంది హాజరు
» అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల కార్పొరేటర్లు దృష్టి సారించాలి
» ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 16:**
నూతనంగా ఎన్నికైన డివిజన్ సభ్యుల ప్రమాణ స్వీకారం కొరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొత్తం 60 మంది సభ్యుల్లో సమావేశానికి హాజరైన 49 మంది వార్డు సభ్యులచే ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన జిల్లా పరిషత్ సిఇఓ నరేందర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన 10వ వార్డు సభ్యులు అడ్డాల గట్టయ్య, 40వ డివిజన్ కార్పొరేటర్ కజంపురం జయప్రద తప్ప మిగిలిన 11 మంది వార్డు సభ్యులు హాజరు కాలేదు. తెలుగు అక్షరమాల ప్రకారం 10వ డివిజన్ కార్పొరేటర్ అడ్డాల గట్టయ్య మొదట ప్రమాణం చేయగా ఆఖరున 17వ డివిజన్ అనుము స్వరూప ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. మేయర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 46వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి పేరును 9వ డివిజన్ కార్పొరేటర్ తాళ్ళపెల్లి యుగంధర్ ప్రతిపాదించగా 38వ డివిజన్ కార్పొరేటర్ నెలికంటి రాము బలపరిచారు. మరో ప్రతిపాదన రాకపోవడంతో మేయర్ పదవికి మహంకాళి స్వామి ఎన్నికైనట్టుగా ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. ఆ తరువాత డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రారంభమైంది. డిప్యూటీ మేయర్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 57వ





డివిజన్ కార్పొరేటర్ పాతపెల్లి ఎల్లయ్య పేరును 30వ డివిజన్ కార్పొరేటర్ ఇసంపల్లి అంజయ్య ప్రతిపాదించగా 31వ డివిజన్ కార్పొరేటర్ షాహెదా బలపరిచారు. మరో ప్రతిపాదన రాకపోవడంతో డిప్యూటీ మేయర్ గా పాతపెల్లి ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. ఈ సమావేశంలో రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు, నగర పాలక సంస్థ ఎక్స్ అఫిషియో సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ, ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా నూతన పాలక వర్గం పని చేయాలని రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు, నగర పాలక సంస్థ ఎక్స్ అఫిషియో సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ లో సోమవారం నిర్వహించిన మేయర్, డిప్యూటీ మేయర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల కార్పొరేటర్లు దృష్టి సారించాలని అన్నారు. పార్టీ విధేయత, సీనియారిటీ, అనుభవం ప్రాతిపదికన మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు అభ్యర్థులను అధిష్టానం ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. నిఖార్సయిన ప్రజా సేవకులు దొరికారని అన్నారు. పరిపాలనా సౌలభ్యం కొరకు జోన్లుగా విభజించుకోవడం తప్పా ఎయిట్ ఇంక్ లైన్ కాలనీ, గోదావరిఖని, ఎన్టిపిసి, రామగుండం వేర్వేరు ప్రాంతాలు కాదని రామగుండం నగర పాలక సంస్థ పరిధి అంతా ఒకే ప్రాంతమని అన్నారు. పాలన ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం 50 డివిజన్ ల నుండి 60 డివిజన్ లకు పెంచడం జరిగిందని అన్నారు. ఐకమత్యంతో పార్టీలకతీతంగా అన్ని డివిజన్ లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తమ పాలక వర్గం పని చేస్తుందని అన్నారు. రామగుండంలో జరుగుతున్న అభివృద్ధి విషయంలో ప్రజలు నిజం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు స్మార్ట్ జిల్లాగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తలంపుతో పూర్తి సహకారం అందజేస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన రామగుండం నగరాన్ని వైద్య , విద్య, వ్యాపార, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. అధికారులు, సిబ్బందితో ప్రేమగా వ్యవహరిస్తూ పనులు పూర్తి చేసుకోవాలని నూతన సభ్యులకు

## స్కూల్ బస్సును ఢీకొన్న లారీ- విద్యార్థులకు స్వల్ప గాయాలు:



**భారతీయ వెలుగు – భీమదేవరపల్లి ;**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న స్కూల్ బస్సును హుస్నాబాద్ వైపు నుండి వస్తున్న లారీ సోమవారం ఉదయం ఢీ కొట్టింది . ఈ ప్రమాదంలో స్కూల్ బస్సు ముందు భాగం దెబ్బతిన్నది. బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సులో ఉన్న విద్యార్థులకు పెద్ద ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని విచారణ చేపట్టారు.రోడ్డు విస్తరణ పనుల జాప్యం చేయడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి ప్రమాదాలు జరగకుండా అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## భీమదేవరపల్లి గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



**భారతీయ వెలుగు – భీమదేవరపల్లి:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల గ్రంథాలయానికి సిద్ధిపేట వాస్తవ్యులు సాయితీవేత్త గరిపెల్లి అశోక్ పుస్తకాలు అందజేసి తమ ఉదారత చాటుకున్నారు. తెలుగు సాహిత్యం, కథలు, నవలలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయానికి ఇవ్వడంతో గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, అనంతల సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

## సొంత నిధుల నుండి బోరు బావి వేయించిన

» ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 16**



శివ్వంపేట మండల కేంద్రంలోని మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హామీ మేరకు మొదటి వార్డులో ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పప్ప మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి బోరుబావి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ షేర్పల్లి నరేష్, కొవ్వూరి యాదగిరి కమలయ్య గారి మల్లేశ్వరి నరసింహులు పెద్దకోళ్ల విక్రం, రెడ్డిపల్లి అశోక్, మాజీ వార్డు సభ్యులు, వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, బాసంపల్లి పోచ గౌడ్,ముయ్యడ్డి సింహం, సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, దడువై అశోక్, దొడ్ల అశోక్, వరగంటి రమేష్ గుప్త,పైనం యాదగిరి పెద్ద ఎత్తున పీఎంజి యువసేన సభ్యులు కాలనీ వాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నేతృత్వంలో రామగుండాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తాం

» నగర మేయర్ మహంకాళి స్వామి

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 16:**
రామగుండం శాసన సభ్యులు ఎమ్.ఎస్. రాజ్ ఠాకూర్ నేతృత్వంలో రామగుండం నగరాన్ని ఇంకా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామని కొత్తగా ఎన్నికైన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ లో మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉంటూ మూడు సార్లు కార్పొరేటర్ గా గెలిచి పార్టీకి విధేయుడుగా ఉన్నానని అన్నారు. ఎమ్మెల్యే ఎమ్ఎస్. రాజ్ ఠాకూర్, వారి సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్ తనను కుటుంబ సభ్యుడిగా భావించి ఆశీర్వదించడంతో పాటు, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రాజకీయంగా ఎదిగి మేయర్ పదవి చేపట్టగలిగానని అన్నారు . కష్ట పడి పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. దేశ విదేశాల్లోని



నగరాలతో పోటీ పడే విధంగా, మెట్రో నగరాలకు ధీటుగా రామగుండం నగరాన్ని అభివృద్ధి చేయాలని ఎంఎల్ఎ కంకణం కట్టుకున్నారని అన్నారు. ఈ ప్రయత్నంలో తాము భాగస్వాములమవుతామని అన్నారు. తాను మేయర్ గా ఎన్నిక కావడానికి సహకరించిన కార్పొరేటర్లకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో మురికివాడల్లో అభివృద్ధి పనులు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. నగరంలో అన్ని ప్రాంతాలకు రక్షిత మంచి నీటి సరఫరా, రోడ్లు, మురుగు నీటి కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అందుబాటులోకి తెచ్చే విధంగా పని చేస్తామని అన్నారు. తమ పని తీరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తామని అన్నారు.







**నగర అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉంది..**
**– డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య**
ప్రగతి పథంలో ముందుకు దూసుకు వెళుతున్న రామగుండం నగర అభివృద్ధిలో తాము భాగస్వాములు కావడం ఆనందంగా ఉందని డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య అన్నారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ లో డిప్యూటీ మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో ఉండి చేసిన సేవలను, అనుభవాన్ని ఎంఎల్ఎ గుర్తించి ఎంతో నమ్మకం తో తనకు ఈ పదవి అప్పగించారని అన్నారు. పార్టీకి కట్టుబడి విధేయతతో పని చేసి ఆయన నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి ఆధ్వర్యంలో రామగుండం నగరాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. తాను డిప్యూటీ మేయర్ కావడానికి సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శభాష్ కలెక్టర్

» అభినందించిన భక్తులు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



ఈనెల 14 నుండి 16 వరకు జరిగిన వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించడంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ నిరంతర పర్యవేక్షణ ప్రశంసలు అందుకుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించారు. ముఖ్యంగా పారిశుధ్యం, భద్రత, తాగునీరు, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో జరిగే జాతర ఏర్పాట్లను కలెక్టర్ తరచూ పరిశీలిస్తూ అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అంశంపై క్షుణ్ణంగా పర్యవేక్షణ కొనసాగించారు. జాతర ప్రశాంతంగా, విజయవంతంగా సాగడంలో కలెక్టర్ చూపిన చురుకుదనం, సమన్వయం పట్ల భక్తులు, ప్రజలు "శభాష్ కలెక్టర్" అంటూ అభినందనలు వ్యక్తం చేశారు.

# హుజూరాబాద్ మున్సిపల్ పీఠంపై ఎగిరిన కాంగ్రెస్ జెండా...

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 16**

- » దశాబ్ధాల తర్వాత హుజురాబాద్ లో హస్త వికాసం..
- » ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం..
- » చైర్మెన్ గా సుహాసిని,వైస్ చైర్మన్ గా అంజలి ఎన్నిక..
- » అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు తనదైన శైలిలో ముద్ర వేసిన ప్రణవ్.
- » అటు అధిష్టానం నుండి వచ్చిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు స్థానికంగా ఉన్న వారిని సమన్వయం చేయడంలో సక్సెస్..
- » హుజురాబాద్ లో చరిత్ర తిరగరాసిన కాంగ్రెస్.
- » భవిష్యత్ లో ఏ ఎన్నికైన హుజురాబాద్ మున్సిపల్ తీర్పే అంతటా వస్తుంది.

హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా ఎగరవేసింది.కొన్ని దశాబ్దాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి విజయ తిలకాన్నిదిద్దారు హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి అభ్యర్థుల ఎంపికలో ఆచుతూచి వ్యవహరిస్తూ,ఈసారి ఎలాగైనా హుజురాబాద్ లో జెండా ఎగురవేయాలని పట్టుదలతో



ఉండి విజయయాత్రను కొనసాగించారు.సోమవారం నాడు హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మెన్ గా రోంటాల సుహాసిని,వైస్ చైర్మన్ గా గూడూరి అంజలి ఎన్నికున్నారు.అనంతరం జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గెలిచిన సభ్యులను ఘనంగా సన్మానించారు ఎమ్మెల్యే నవీన్ యాదవ్,ప్రణవ్.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలకు దగ్గరై ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిందని,ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని వారు అన్నారు.గెలిచిన కౌన్సిలర్లు ప్రజల




సేవలో ఉంటారని ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువ చేస్తామని,సంక్షేమం,అభివృద్ధి మా ప్రధాన ధ్యేయమని అప్పుడు ఎన్నికల్లో చెప్పినట్టు నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్ ఒక్కటైనా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆపలేకపోయారని,ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగానే జెండా ఎగరవేసినట్టు,వచ్చే ఎంపిటిసి,జడ్పీటీసీ ఎన్నికల్లో ఇదే విజయం పునరావృతం అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఇంతటి మెజారిటీ అందించిన హుజూరాబాద్ ప్రజలకు అటు జమ్మికుంట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు నవీన్ యాదవ్,ప్రణవ్.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు.

## పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

» రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

» వేములవాడ శివార్చన స్టేజీ, ఇతర ప్రాంతాల్లో పరిశీలన



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ పట్టణంతో పాటు జాతర ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వేములవాడలోని శివార్చన స్టేజీ, ఇతర పరిసర ప్రాంతాల్లో ఇంచార్జి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. చెత్త తరలించే ట్రాక్టర్, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, నీటిని సరఫరా చేయాలని సూచించారు.

**కమాండ్ కంట్రోల్ రూం పరిశీలన**

భీమేశ్వర సదన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. శ్రీ భీమేశ్వరస్వామి, బద్ది పోచమ్మ, ప్రసాదం కౌంటర్లు ఇతర ప్రదేశాల్లో భక్తుల రద్దీని పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, తహసీల్దార్ జయంత్ కుమార్, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలోని ఇల్లందకుంట మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది.

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 16...**
ఇల్లందకుంట గ్రామంకు చెందిన మారేపల్లి చంద్రయ్య (80), తండ్రి ఎల్లయ్య, ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన వృద్ధుడు, గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న భూ వివాదాల కారణంగా తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భూమికి సంబంధించిన సమస్యలు పెరగడంతో ఆయన మనోవేదనలో ఉండేవారని గ్రామస్తులు చెబుతున్నారు. నిన్న ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఇల్లందకుంట రోడ్డుపై ఆయన అనుమానాస్పద స్థితిలో మృతదేహంగా కనిపించడం స్థానికులను కలచివేసింది. రోడ్డుపై పడివున్న చంద్రయ్యను గమనించిన



ప్రయాణికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఆయన భార్య మారేపల్లి భాగ్యమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.
ఈ ఘటనపై ఇల్లందకుంట పోలీసు స్టేషన్‌లో మారేపల్లి భాగ్యమ్మ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి, ఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
భూ వివాదాల నేపథ్యంలో ఈ మృతి సంభవించిందా? లేక ఇతర కారణాలున్నాయా? అన్న దానిపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో ఈ సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది.దర్యాప్తు పూర్తయ్యాక పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశముందని పోలీసు వర్గాలు తెలిపారు.

## విశాఖ బీచ్‌లో విషాదం

## అలల ధాటికి కొట్టుకు పోయి విద్యార్థి మృతి

విశాఖ సాగర తీరంలో ఆదివారం విషాదం నెలకొంది. బీచ్‌లో సరదాగా స్నానానికి దిగిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మదిలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు ఆదివారం రుషికొండ బీచ్‌కు వెళ్లారు. రేడిసన్ బ్లూ రిసార్ట్ వెనుక ఉన్న సముద్రతీరంలో ఐదుగురు స్నానానికి దిగారు. వీరిలో పి.అరవింద్ కృష్ణ (21) అలల తాకిడికి ఒక్కసారిగా కొట్టుకుపోయాడు. గమనించిన అతని స్నేహితుడు రాజీవ్.. అరవింద్‌కృష్ణను కాపాడే ప్రయత్నంలో అతను కూడా నీటిలో మునిగిపోయాడు. స్పందించిన బ్లూ బీచ్ లైఫ్ గార్డ్ సిబ్బందితోపాటు బోటింగ్ యాజమాన్యం ఇద్దరినీ రక్షించి ఒడ్డుకు చేర్చారు. అపస్మారక స్థితిలో ఉన్న అరవింద్‌కృష్ణను అంబులెన్స్‌లో స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అరవింద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి స్వస్థలం రాజమండ్రి. రాజీవ్ అనే విద్యార్థి క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అరిలోవ పోలీసులు కేసు

# మానస అనే నేను..

**– కార్పొరేషన్ 39వ డివిజన్ కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం**

**– డివిజన్ ప్రజలకు ఎప్పుడు అనుబాటులో ఉంటా..**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 16:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 39వ డివిజన్ నుండి ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ తిప్పారపు మానస సోమవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో ఇతర కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా తిప్పారపు మానస మాట్లాడుతూ,
"39వ డివిజన్ ప్రజలు నాపై ఉంచిన విశ్వాసం నాకు ఎంతో గర్వకారణం. మీరు ఇచ్చిన ప్రతి ఓటును నా బాధ్యతగా భావిస్తూ, ప్రతి ఇంటి సమస్యను నా సమస్యగా తీసుకొని పని చేస్తాను. మాటల్లో కాకుండా





పనుల్లోనే అభివృద్ధి చూపిస్తాను. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పేదల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యాలు. ప్రజలు ఎప్పుడైనా నన్ను నేరుగా కలుసుకునేలా నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను", అని పేర్కొన్నారు. అలాగే, "నా గెలుపు నా ఒక్కదానిదే కాదు, ఇది 39వ డివిజన్ ప్రజల గెలుపు. కార్యకర్తల శ్రమ, నాయకుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైంది. అందరి సహకారంతో ఈ డివిజన్‌ను రామగుండంలోనే ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతాను", అని అన్నారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కార్పొరేషన్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తిప్పారపు మానసకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ త్వరలోనే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి సమస్యకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. మొత్తంగా తిప్పారపు మానస ప్రమాణస్వీకారంతో 39వ డివిజన్ ప్రజల్లో కొత్త ఆశ, నమ్మకం, అభివృద్ధిపై విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్గా కాంగ్రెస్ ప్రభుత్వ పార్టీ కైవసం చేసుకున్నాం

- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్
- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి
- మెదక్ జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి 16**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న మనీ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి భారీ విజయోత్సవ ర్యాలీ నీ ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్
పాల్గొనారు.నర్సాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన మాచునూరి లక్మీ రాజు యాదవ్ను కౌన్సిలర్లకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ పీఠాన్ని గెలుచుకున్నామని, ఇది పార్టీ శ్రేణుల కృషి, కార్యకర్తల



త్యాగాల ఫలితమని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, నర్సాపూర్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలిపారు.. పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక, ప్రజాకేంద్రిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపిస్తే అధికారంలోకి వస్తే ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తామని తెలిపిన విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అలాంటి పరిపాలన చూసి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎనలేని ఆరోపణలు చేస్తున్నారని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలియజేస్తున్నారు రానున్న జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును చూసి ఓటర్లు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడిన జడ్పీటిసి ఎంపీటీసీ లకు అనుకూలంగా ప్రచారాలను నిర్వహించి మెదక్ జిల్లా జెడ్పి చైర్మన్గా కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెప్పారు ఇకనైనా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు మానుకొని గతంలో వారు చేసినటువంటి తప్పిదాలను కప్పిపుచ్చటానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే పనిక్కునంగా పెట్టుకొని గత పది సంవత్సరాలు చేయలేని అభివృద్ధి పనులను మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో చైర్మన్,కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ స్టేట్ కిజెఎస్కేఎస్ విద్యార్థులు ఎంపిక

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 16:**



పెద్దపెల్లి జిల్లా కేంద్రం ఆర్కే గార్డెన్ లో నిర్వహించిన సీఎం కప్ కరాటే డిస్టిక్ సెలక్షన్స్ లో రామగుండానికి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక అయ్యారు. సుమారుగా 90 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ 14 -15 విభాగంలో 47 కిలోల ఎం.ముక్తిశ్రీ బంగారు పతకం, 54 ఎఆశ్రీశ్రీ స్నేహ సుల్తానా బంగారు పతకం, 54 పి.సహస్ర బంగారు పతకం, 63 కృణీత్ పటేల్ బంగారు, పతకం 57 టి పవన్ కుమార్ వెండి పతకం సాధించారు. అండర్ 16- 17 విభాగంలో
-53 కిలోల ఈ సాయి కీర్తన బంగారు పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, కోచ్ కరాటే శ్రీనివాస్ ను తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ గౌరవ అధ్యక్షులు టి రాజ్ కుమార్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్,
తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం.రమేష్, తెలంగాణ జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ట్రెజరర్ కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, అభిజ్ఞ, షైనీ, శుభ శ్రీ, హేమలత మహజి, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ గణేష్ రాజ్, స్పందన క్లబ్ సెక్రటరీ, డాక్టర్ కి నరేంద్ర సోనీ, మరియు జిపిటి స్వామి, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, మరియు తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

# కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

-గీత కార్మికుల పై కాంగ్రెస్ సర్కార్ చిన్న చూపు
-మన హక్కుల కోసం చలో ఇందిరా పార్క్
-జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని లోని ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం. జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీతా కార్మికులకు గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని. బడ్జెట్లో గౌడ కులస్తుల సంక్షేమం కోసం గీత కార్మికుల ఉపాధి కోసం 5000 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ.. ఈనెల 17న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష నిర్వహించడం జరుగుతుందని. ఈ యొక్క నిరాహార దీక్షకు జిల్లా లోని గౌడ సోదరులు గీతా కార్మికులు



అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే పెన్షన్ అందుతున్న వారికి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 4000 పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు.
దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులందరికీ కొత్త పెన్షన్ మంజూరు చేయాలి. పెండింగ్ లో ఉన్న ఎనిమిది వందల మందికి సుమారు 14 కోట్ల ఎక్స్గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని. గత బడ్జెట్లో కేటాయించిన 70 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి ఖర్చు




చేయాలని వారు డిమాండ్ చేశారు. గీత కార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం జరిగే ఈ నిరాహార దీక్షలో గీత కార్మికుల గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అందోలు జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా చిట్టిబాబు ఎన్నిక

- శుభాకాంక్షలు తెలిపిన చోటు ఖాన్



**భారతీయ వెలుగు , అందోలు**
అందోలు జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు లో కౌన్సిలర్ గా విజయం సాధించిన మా చిట్టి బాబు అన్న ను వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ గారికి, కౌన్సిలర్ లకు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ పట్టన యువ నాయకులు చోటు ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు)ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# విధులు బహిష్కరించిన వేములవాడ న్యాయవాదులు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
హైద్రాబాద్ లో ఈనెల 13న జరిగిన మహ్మద్ ఖదీర్ హత్యను నిరసిస్తూ వేములవాడ సీనియర్, జూనియర్ సివిల్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ విషయమై సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయిలను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# వట్టిపల్లి ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ







**భారతీయ వెలుగు , అందోలు**
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గం వట్టిపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం దర్గా ఎ హజ్రత్ సయ్యద్ షా ఖ్వాజా దాస్ ఖాజా షరీఫ్ 40 వ వార్షిక ఆరాధన మహోత్సవం (ఉర్సు ఉత్సవం)లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని ఖ్వాజా షరీఫ్ దర్గాను దర్శించుకున్నారు. ఆయన షరీఫ్ దర్గాకు చద్దర్ ను సమర్పించారు. అలాగే దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం సామూహిక భోజనశాలలో నేలపై కూర్చోని భక్తులతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సహపంక్తి భోజనం చేసి తన నిరాడంబరాన్ని చాటారు.

# అందోలు-జోగిపేట మున్సిపాలిటీ హస్తగతం

- చైర్మన్ గా ఎస్. కృష్ణారెడ్డి- వైస్ చైర్మన్ గా చిట్టిబాబు ఏకగ్రీవం







**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ 20 వార్డులతో మమేకమై ఉంది. ఈ మున్సిపల్ లో జరిగిన హోరాహోరీ పోరులో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంది. అయితే 15, 20వ వార్డుల నుండి గెలుపొందిన అభ్యర్థులు వైస్ చైర్మన్, చైర్మన్ లుగా ఏకగ్రీవమయ్యారు. దీంతో అందోలు-జోగిపేట మున్సిపల్ అధికారికంగా 3వ చైర్మన్ గా ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఆశీర్వదించి విజయాన్ని అందించాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఆశీస్సులు అందించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి దామోదర్ రాజనరసింహ సహకారంతో మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటామని వారు భరోసా ఇచ్చారు. సహచర కౌన్సిలర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, మున్సిపల్ పట్టణ ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు.

# ఇది నా వ్యక్తిగత విజయం కాదు..ప్రజల విజయమే..

-అందోలు-జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గం అందోలు-జోగిపేట మున్సిపల్ సమరం రసవత్తరంగా కొనసాగింది. చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ..బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టి పోటీ జరిగింది. దీనిపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సవాలుగా తీసుకొని మూడు రోజులపాటు ఈ మున్సిపాలిటీలోని 20 వార్డులలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అంతే కారణాలు ఏంటో కానీ ఓటర్ల తీర్పుతో మెజార్టీ స్థానాలను మాత్రం కాంగ్రెస్



పార్టీ కైవసం చేసుకుంది. గెలుపొందిన విజేతలు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ గా ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ కూడా ప్రమాణ స్వీకారం చేశారు.



ఈ సందర్భంగా నూతన చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జోగిపేట ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే ఇది నా వ్యక్తిగత విజయం కాదని ప్రజల విజయమే అంటూ నిజాయితీగా, పారదర్శకంగా, మీ సేవకుడిగా పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా, అభివృద్ధి చెందే విధంగా మార్చడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా పారిశుభ్రత, తాగునీటి, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల కోసం అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. నా కార్యాలయం ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. వీటన్నిటికీ మున్సిపల్ ప్రజలందరి సహకారం తనకు అందించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జగిత్యాలలో కుదిరిన సయోధ్య

- మున్సిపల్ చైర్పర్సన్గా సమిండ్ల వాణిని ఎంపిక
- వైస్ చైర్మన్ పదవికి పర్వీన్కు అవకాశం

తాజా.. మాజీ ఎమ్మెల్యేల మధ్య అధిపత్య పోరు నెలకొన్న వేళ.. జగిత్యాల మున్సిపాలిటీ పీఠంపై సస్పెన్స్ వీడింది. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పీఠం ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ వర్గానికే పార్టీ అధిష్ఠానం కేటాయించింది. ఇరువర్గాలతో సిఎం రేవంత్ మాట్లాడి సయోధ్య కుదిర్చినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యే వర్గానికి చైర్పర్సన్ పీఠం దక్కింది. దాంతో మున్సిపల్ చైర్పర్సన్గా ఆయన వర్గానికి చెందిన సమిండ్ల వాణిని ఎంపిక చేశారు. అలాగే వైస్ చైర్మన్ పదవి మాజీమంత్రి జీవన్ రెడ్డి వర్గానికి కేటాయించింది. దీంతో వైస్ చైర్మన్ పదవికి పర్వీన్ను ఎన్నుకున్నారు. మరోవైపు జెడ్పీ, మార్కెట్ కమిటీ పదవులను జీవన్రెడ్డి వర్గానికి కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే, ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తాము సైతం కష్ట పడ్డామంటూ జీవన్రెడ్డితోపాటు ఆయన వర్గం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ మేరకు జీవన్ రెడ్డి వర్గానికి వైస్ చైర్మన్ పదవిని కేటాయించారు. దీంతో ఇరువర్గాలు ప్రస్తుతానికి శాంతించినట్లు ఒక చర్చ సాగుతోంది.

# భారత్ ఫ్యూచర్ సిటీలో 'హెల్త్ సిటీ'...

**అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా అభివృద్ధి**
**కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ తో మారుమూల ప్రాంతాలకు వైద్యం**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

హైదరాబాద్ ఫిబ్రవరి 16



అంతర్జాతీయ ప్రమాణాలతో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా భారత్ ఫ్యూచర్ లో సిటీలో ప్రత్యేకంగా 'హెల్త్ సిటీ'ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ సాయంతో మారుమూల ప్రాంతాలకూ వైద్య సౌకర్యాలను చేర్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వివరించారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సోమవారం టీ హబ్ లో 'టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'టీఏఎల్ హాస్పిటల్స్ హెల్త్ ఫెస్ట్ 2026' ఫైర్ సైడ్ చాట్ లో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ ప్రొఫైలింగ్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మహిళలందరికీ ముందస్తు క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల రూపురేఖలను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. అక్కడికొచ్చే రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్ గా తెలంగాణను మార్చాలనే సంకల్పంతో ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. హెల్త్ కేర్ రంగంతో పాటు ఇతర రంగాల్లోనూ ఆర్అండ్ డీకి పెద్దపీట వేసేందుకు దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత 'తెలంగాణ డిజిటల్ ఎక్స్చేంజ్' ను ప్రారంభించామన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన 'రెడీ టూ వర్క్ ఫోర్స్'ను తయారు చేసే బృహత్తర బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుందన్నారు. మరో మూడు నుంచి నాలుగు నెలల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ ను లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్ కు ధీటుగా రాష్ట్రంలోని టైర్ 2, టైర్ 3 నగరాలను కూడా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. వరంగల్, ఆదిలాబాద్ లో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. హెల్త్ కేర్ రంగంలో టెక్నాలజీ మిళితం చేసి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే ఆవిష్కర్తలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తోందని,
తమతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని వారిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్, డిప్యూటీ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక...

**●మేయర్‌గా మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలితా కుమారి ఎన్నిక.**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మరియు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కార్యక్రమం నియమావళి ప్రకారం నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించి,ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.మొత్తం 60 డివిజన్లకు గాను ఎన్నికైన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సీపీఐ పార్టీకి చెందిన 22 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన 22 మంది, బీజేపీకి చెందిన 1 మంది, సీపీఎం పార్టీకి చెందిన 1 మంది, స్వతంత్రంగా గెలుపొందిన 6 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు.అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. 20వ డివిజన్‌కు చెందిన సీపీఐ కార్పొరేటర్ మూడ్ గణేష్ మేయర్‌గా, 8వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ సిరిపురపు లలితా కుమారి డిప్యూటీ మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఎక్స్-అఫీషియో సభ్యులుగా సమావేశానికి హాజరైన స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో సమాన అభివృద్ధి సాధించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పట్టణంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు కృషి చేస్తానని





తెలిపారు.ఎక్స్-అఫీషియో సభ్యులు నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్,కార్పొరేటర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్పొరేషన్ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు అమోయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఐడీఓసి కార్యాలయం నుండి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా..

**●అంబేద్కర్ విగ్రహం ముందు గురజాల గోపి మౌన ప్రదర్శన..**
**●రాహుల్, రేణుకా చౌదరిలకు ఇచ్చిన ఉల్లంఘన నోటీసులు వెనక్కి తీసుకోవాలి..**





ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న నిరంకుశ నిర్ణయాలకు నిరసనగా మణుగూరు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మౌన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, రేణుకా చౌదరిలపై జారీ చేసిన సభా ఉల్లంఘన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు.రాహుల్ గాంధీ, రేణుకా చౌదరి వంటి సీనియర్ నాయకులపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని, ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని గోపి పేర్కొన్నారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే వరకు పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ, ఎండి షబానా,కోరి శ్యామల దేరంగుల సుజాత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, లక్కీశెట్టి హేమలత, మరియు సీనియర్ నాయకులు ఎండీ షేరిఫ్, పింగళి మాధవ రెడ్డి, వెంకట చారి, మరియు యువజన నాయకులు

## దహన సంస్కారాలకు మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సాయం...



మణుగూరు మండలం బ్రహ్మంగారి గుట్ట పంచాయతీకి చెందిన ఎలక్ట్రిషన్ రమణ 40 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీరమాచినేని చెన్నకేశవులు సహకారంతో ఎలక్ట్రిషన్ రమణ దహన సంస్కారాల కొరకు 4000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు పీ జగన్ మోహన్, తమ్మిశెట్టి వాసు, చిందుకూరి రామారావు, టైలరింగ్ లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ పూనం రమేష్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, పెద్దలు వనచర్ల నాగరాజు, బడే రామ్ మోహన్, వంట మాస్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన బాహుబలి విద్యార్థులను తయారుచేసిన పిడి





**●క్రీడలతోనే క్రమశిక్షణ, ఆహ్లాదకరమైన జీవితాన్ని పెంపొందించుకోవచ్చు.**

కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఇటీవల జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలలో "వెయిట్ లిఫ్టింగ్" (బరువులు ఎత్తడం) లో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్. సాయి శ్రీవర్ధన్ (9వతరగతి), కె. సాయి శ్రీనిథ్, (9వతరగతి) పి.రంజిత్ (9వ తరగతి) యం.డి. ఇర్ ఫాన్ ఖాన్ (10వ తరగతి) సైక్లింగ్ లో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ బాహుబలి విద్యార్థులను "మెడల్స్" తో సోమవారం రోజున సత్కరించారు. నిజమైన బాహుబలి విద్యార్థులను తయారు చేసిన పిడి "మాంకాల ప్రేమలత" ను ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అభినందించారు. జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల అంటేనే క్రీడలకు కేంద్రంగా, క్రమశిక్షణకు నిలయంగా మారిందని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.క్రీడలతోనే క్రమశిక్షణ మరియు ఆహ్లాదకరమైన జీవితాన్ని మెరుగుపరుచుకోవచ్చని, ఆనంద గా గడపవచ్చని పిడి (ఫిజికల్ డైరెక్టర్) యం. ప్రేమలత విద్యార్థులకు సూచించారు. తదనంతరం బాహుబలి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం వి. సంతోష్ కుమార్, కె. రవీందర్ రెడ్డి, ఏసు మని, కె.జ్యోతి, వనజ, యం.శ్రీనివాస్, ఎం. స్వామి, కె.సంపత్, ప్రభాకర్, శైలజ, లక్ష్మి, రాం.రాజయ్య తదితరులు విద్యార్థులను ఆశీర్వదించారు. హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కానున్నట్లు హెచ్.ఎం. మరియు పి.డి లు ఈ సన్మానోత్సవం సందర్భంగా తెలిపారు.

## వల్లభాపురం శ్రీ గౌరీ పశుపతినాథ్ స్వామి కళ్యాణం కమనీయం





**●ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఆలయం పుష్పాలంకరణలతో కళకళలాడుతూ భక్తులతో నిండిపోయింది. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమై రోజు పొడవునా నిరంతరంగా కొన సాగాయి.సాయంత్రం 7:10 గంటలకు శ్రీ గౌరీ పశు పతినాథ్ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం (శివపార్వతి కళ్యాణం) వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులుసంప్రదాయబద్ధంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు సమీప గ్రామాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున కళ్యాణోత్సవం నిర్వహించడం ప్రత్యేకత అని తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం పంపిణీ చేశారు.తదుపరి రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల సమయాన విశేష పంచామృత సహిత రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించబడింది. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదారలతో అభిషేకం చేసి భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. రాత్రి వేళ ఆలయం అంతా శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం భక్తులందరికీ వేదాశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి,శివకుమార్ గొంగళ్ళ మఠం,నాగభూషణం గొంగళ్ళ మఠం,ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనేక మంది భక్తులు తమ మొక్కులు చెల్లించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు. మొత్తంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో విజవంతంగా ముగిశాయి. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని శివభక్తుల హృదయాలలో అపూర్వ ఆనందాన్ని నింపాయి.

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే జారే




ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమంలో నూతన మున్సిపాలిటీ తొలి చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన జూపల్లి రమేష్ బాబు మరియు మిగిలిన 15 మంది కౌన్సిలర్ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మున్సిపాలిటీ భవనం నందు ఘనంగా నిర్వహించబడింది ఈ. కార్యక్రమంలో నూతన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్‌లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని రాజకీయ భేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ఏకమై పని చేయాలని ఆయన సూచించారు.స్వార్థ ప్రయోజనాలు కాకుండా ప్రజాహితాన్ని ముందుంచుకుని పారదర్శకంగా నిబద్ధతతో సేవ చేయాలని నూతన ప్రజాప్రతినిధులకు హితవు పలికారు. అశ్వారావుపేట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి పరిశుభ్రత తాగునీరు వీధిదీపాలు డ్రైనేజీ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు యువత మున్సిపాలిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి శివాలయంలో మహా అన్నప్రసాద కార్యక్రమం



హుస్నాబాద్ నియోజకవర్గం, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం అనంతరం ఆలయ ఆవరణలో భక్తుల కొరకు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అన్నదాన దాతలు గోలి వివేక్, అల్లి శ్రీహరి, దుద్దుల శ్రీధర్, లోకిని సూరయ్యల సాయ సహకారాలతో ఈ మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శివాలయ ప్రాంగణంలో భక్తులకు సమృద్ధిగా అన్నదానం అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదానం, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులు అన్నదాన దాతలకు అభివందనాలు తెలియజేస్తూ అన్నదాత సుఖీభవ అని ఆశీర్వదించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

# మహబూబాబాద్ అభివృద్ధి -- ప్రజల ఆశయ సాధన

●మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్ కి హార్దిక శుభాకాంక్షలు





మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మెజారిటీ కౌన్సిలర్ల మద్దతుతో నూతనంగా ఎన్నుకోబడిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ (స్వతంత్ర అభ్యర్థి) జ్యోతి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహబూబాద్ జిల్లా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగా
ఈ విజయంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ నిరంతర పోరాట పటిమ, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ సమర్థ నాయకత్వం, చాకచక్యమైన వ్యూహంతో ఈ విజయం సాధ్యమైందని వారు అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవలో నూతన అధ్యాయం ప్రారంభమైందని ఆశిస్తూ చైర్మన్ జ్యోతి రమేష్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ మానుకోట పట్టణం ని ప్రగతి పథంలోనే అభివృద్ధి కి నాంది పలుకుతా, ఎలాంటి ఒత్తుళ్లకు లోను కాకుండా అన్నాపని సక్రమంగా చేసి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో పనిచేసి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తానని, నా ఎన్నికకు సహకరించిన ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు భరచంద్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్ ని అభినందించిన వారిలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్ రాజేశ్వర్, ఆర్డిఓ, ఎమ్మార్వో, వైస్ చైర్మన్ సోమయ్య, జిల్లా నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్, కార్పొరేషన్ కౌన్సిలర్లు ఖలీల్, రాజు, నాగేశ్వరరావు, కాటా భాస్కర్, శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను విజయవంతం చేయండి

●సంకా బద్రినారాయణ
●జిల్లా అధ్యక్షులు( రేవా)



విశ్రాంత ఉద్యోగుల సంఘ మహబూబాబాద్ లో రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సంకా బద్రి నారాయణ, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 18 నాడు ధర్నా చౌక్,ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలని అన్నారు. ఈ ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయుటకు సహకరించాలని కోరినారు.ఇప్పటికీ 66 మంది మరణించడం బాధాకరం అదేవిధంగా సోమవారం మరణించిన వెంకటేశ్వర నాయక్ జూనియర్ లెక్చరర్ కు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించనైనది. అనంతరం మాట్లాడుతూ 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో, మానసిక వేదనతో వైద్య ఖర్చులు అందక మరణించినారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఉపాధ్యాయులకు రిటైర్డ్ అయినా వారికి వెంటనే బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చినారు, అయినా ఇప్పటివరకు మాకు రావలసిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదు.అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా మేం దాచుకున్న మా డబ్బులను ఇతర కార్యక్రమాలకు వినియోగించడం రిటైర్డ్ ఉద్యోగులను, ఉపాధ్యాయులను వంచించడమే అవుతుంది అనారోగ్య కారణాలతో, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాన్ని సాకడం చాలా కష్టతరంగా ఉంటుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.కానీ ఈ రాతి గుండె ప్రభుత్వం మన సమస్య పట్ల పట్టనట్లు వ్యవహరిస్తుంది,ఇకమీదట ఎవరు కూడా మరణించ కుండ చూడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము ఈ సమావేశంలో గుదే.చంద్రమౌళి, రావుల నిరంజన్ రెడ్డి, సుంకరి వెంకటేశ్వర్లు, కోల దర్గయ్య, మైసయ్య, గరికపాటి వెంకటేశ్వర్లు, బైరి జనార్ధన్, ప్రవీణ్ కుమార్ పి. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# సామినేనికే సానుకూలం..

●మధిర మున్సిపల్ చైర్మన్ గా సామినేని సుజాత కే అవకాశం..
●మరోసారి ఇల్లందులపాడు నాలుగో వార్డ్ కే దక్కిన మధిర మున్సిపల్ చైర్మన్ పీఠం..



మధిర మున్సిపల్ ఎన్నికలు జరిగిన మరునాడే మధిర మున్సిపల్ చైర్మన్గా నాలుగో వార్డుకు చెందిన సామినేని సుజాతకే చైర్మన్ పీఠం దక్కుతున్నట్లు జన సముద్రంసోషల్ మీడియా గద్దల కళ్యాణ్ ద్వారా పేర్కొనడం జరిగింది. కానీ చాలామంది నమ్మలేదు అది ఫేక్ న్యూస్ అంటూ కొట్టి పారేశారు కానీ జన సముద్రం న్యూస్ లోతుగా విశ్లేషణ చేయగా మారిన రాజకీయ నేపథ్యంలో తప్పనిసరిగా కమ్మ సామాజిక వర్గానికే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్ పీఠం అందించబోతున్నట్లు నాకున్న జర్నలిజంలో ఉన్న అనుభవంతో ఈ సమాచారం నేను ప్రకటించడం జరిగింది. మరికొద్ది సేపట్లో మధిర మున్సిపల్ చైర్మన్గా ఇల్లందులపాడు నాలుగో వార్డుకు చెందిన సామినేని సుజాత గారికే మధిర మున్సిపల్ చైర్మన్గా అవకాశం దక్కనుంది. ఇది జన సముద్రం న్యూస్ కిఉన్న విశ్వాసినేహిత. అందుకే జన సముద్రంన్యూస్ లో గద్దల కళ్యాణ్ వార్త వస్తే దాదాపుగా ఖరారు అయినట్లుగా మధిర ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. వార్తలు విషయంలో నియమా నిబద్ధత కలిగి వాస్తవాలు ప్రజల ముందు ఉంచుటంలో జన సముద్రం న్యూస్ కి ఉన్న ప్రత్యేకత ఇదే. డిప్యూటీ సీఎం తన రాజకీయ చాణిక్యతను మరోసారి స్పష్టం చేస్తూ భవిష్యత్ రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని ఈ చైర్మన్ ఎన్నిక జరిగినట్లుగా భావించడం జరుగుతుంది.

## వార్డు సభ్యులకు 2018 పంచాయతీ రాజ్ చట్టం పై అవగాహన కార్యక్రమం.



తెలంగాణ పంచాయతీరాజ్ కమిషనర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి పంచాయతీరాజ్ చట్టం 2018 పై అవగాహన కల్పించుటకు నూతన ఎన్నిక కాబడిన అశ్వాపురం మండలంలోని వార్డు సభ్యులకు రెండు విడుతలుగా ఐదు రోజులపాటు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడుతోంది.మొదటి విడత శిక్షణ కార్యక్రమం ది.16-02-2026 నుండి 20-02-2026 వరకు నిర్వహించబడగా, ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ జి. ముత్యాల రావు ప్రారంభించారు. మొదటి విడతలో 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ఐదు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమర్థంగా వినియోగించుకుని తమ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.
రెండవ విడత శిక్షణ కార్యక్రమం మిగిలిన 12 గ్రామ పంచాయతీలకు ది.23-02-2026 నుండి 27-02-2026 వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముత్యాల రావు, యూడీసీ డి. పద్మావతి , అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం టీఓటీలు, వివిధ గ్రామాల గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వపల్లి లో పెసా గ్రామ సభ



పెసా కమిటీ నుండి సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం చేయడం అలాగే పెసా గ్రామ సభ నిర్వహించడం జరిగిందిలి ఈరోజు తేదీ.16/02/2026 రోజున కాల్వపల్లి మండలం ౦౦ తాడ్వాయి లో పేసా గ్రామసభ నూతనంగా ఏర్పడినటువంటి పాలకమండలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక సర్పంచ్ శ్రీమతి కోరగట్ల సృజనగారు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో గ్రామపంచాయతీ అభివృద్ధిపై పలు అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించినది ఈ సమావేశంలో స్థానిక పంచాయతీ సెక్రెటరీ పిట్టల రవి గారు ఉప సర్పంచ్ సిద్దబోయిన కార్తీక్ గారు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పెసా ఉపాధ్యక్షులు సిద్ధబోయిన నరసింగరావు గారు మొబిలైజర్ ఆలం శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది

## వార్డ్ కౌన్సిలర్ పదవి కాదు, ప్రజల మీ మీద పెట్టుకున్న నమ్మకం.

మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిరలి మండల అధ్యక్షులు






మధిర మున్సిపాలిటీలో గల ఇటీవలే జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా వార్డ్ కౌన్సిలర్లుగా గెలుపొందిన, ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్లకు ముందుగా నా హృదయపూర్వకధన్యవాదాలు. గతంలో వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన వారు, ఇప్పుడు నూతనంగా వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన వారిని ముందుకు నడిపించుకుంటూ, ప్రతి సమస్యని వాళ్లకి అర్థమంతమయ్యేలాగా చెప్పుకుంటూ, వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యలు తెలుసుకుంటూ, వాటిని పరిష్కరిస్తూ, ప్రజలతో ముందుకు సాగాలని ప్రతి ఒక్క వార్డ్ కౌన్సిలర్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.. మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర

## ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా హుజూర్ నగర్ పురపాలక సంఘు కౌన్సిల్ 23వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల



మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. పట్టణ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మద్దతు ఈ విజయంతో స్పష్టమైందని ఆమె తెలిపారు

## హుజూర్ నగర్ పురపాలక సంఘం కౌన్సిల్ 18వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన జక్కుల మల్లయ్య గారు




## మిత్రుడి, క్లాసుమేట్ తల్లీ అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన చిలువేరు సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ జిల్లా
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన ఏ ఎం సి కేసముద్రం లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న అంబాల భాస్కర్, ఆర్.ఎం.పి మురళీ,చిన్ననాటి మిత్రుడు, క్లాసుమేట్ పీసీ అంబాల కిరణ్ గౌడ్ తల్లీ అంబాల యాక లక్ష్మి మరణించగా చిన్ననాటి మిత్రులు, క్లాసుమేట్ సమ్మిగౌడ్ చిలువేరు, చాగంటి రాములు, కట్టన్న, పులిగిల్ల కిరణ్ వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు... అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు చిలువేరు సమ్మయ్య గౌడ్ అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.. ఈ కార్యక్రమంలో వారి వెంట జగన్ గౌడ్, కన్నయ్య మునికుంట్ల, కోతి వెంకటేశ్వర్లు, కన్న యాకయ్య, మునికుంట్ల ఐలేష్ తదితరులు పాల్గొన్నారు

## జగన్నాయకులగూడెం,అవుసలి తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి 287వ జయంతి వేడుకలు.

మహబూబాబాద్ జగన్నాయకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అవుసలి తండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే తండా పరిసరాలు పండుగ వాతావరణంలో ముస్తాబయ్యాయి. సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భజనలు, మంగళహారతులతో కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా అలంకరించారు.



ఈ సందర్భంగా సేవాలాల్ కమిటీ సభ్యులు బానోత్ లక్ష్మణ్, భూక్య లక్ష్మణ, బానోతు సురేష్, దేవసూత్ కిసన్ పాల్గొన్నారు. తండా పెద్దమనుషులు బానోతు ధన్సింగ్, గోపాల్ నాయక్ వేడుకల్లో ముఖ్య పాత్ర పోషించారు. గ్రామ సర్పంచ్ సోలం రాధా, ఉప సర్పంచ్ మూడవ సురేష్, మాజీ ఎంపిటిసి మాధవ పెద్ది రెడ్డి హాజరై సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనియాడారు.
ప్రసంగించిన నాయకులు సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన బోధించిన సద్గుణాలు, ఐక్యత, నైతిక విలువలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
తండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఉసల తండాలో ఉత్సాహభరితంగా, భక్తి శ్రద్ధల మధ్య కొనసాగాయి.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131